Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారం

హరిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
బ్రాహ్మణ భోజనాలు
అతి తక్కువ ధరలకే లభించును
All Function Catering (Veg) Order Taken
ప్రొప్రైటర్ : సంతోష్ కుమార్
Ph : 8985488221
9014911305
పెదగదిలి, సింహాచలం కొలని, విశాఖపట్నం

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 173 విశాఖపట్నం, 20 ఏప్రిల్ 2024 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

ఆర్థిక లావాదేవీలపై పటిష్ట నిఘా : నీనా నిగం

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): ఎన్నికల నిర్వహణలో భాగంగా ఆర్థిక లావాదేవీలు, ఖర్చులు, ఇతర వ్యయాలపై పటిష్ట నిఘా ఉంచాలని జిల్లా అధికారులను రాష్ట్ర వ్యయ పరిశీలకులు నీనా నిగం ఆదేశించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాల్సి ఉందని పేర్కొన్నారు. ఆర్థిక లావాదేవీలు, నగదు బట్వాడా, బహుమతులు, ఇతర వస్తువులు తరలింపు, మద్యం రవాణా తదితర అంశాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. అధికారులు అందరిపట్ల నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ ఎన్నికలను అత్యంత పారదర్శకంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు కృషి చేయాలని సూచించారు. విశాఖపట్నం పార్లమెంట్ వ్యయ పరిశీలకులు రెంగ రాజన్, భీమిలి, తూర్పు, దక్షిణ అసెంబ్లీ నియోజకవర్గాల వ్యయ పరిశీలకులు సౌమ్య పాండే జైన్, ఉత్తర, పశ్చిమ, గాజువాక, పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గాల వ్యయ పరిశీలకులు అక్షా జైన్ లతో కలిసి జిల్లాకు విచ్చేసిన వారు శుక్రవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.

జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున, సీపీ డా.ఎ. రవిశంకర్, ఎంపీసీ నోడల్ అధికారి, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, ఏడీసీ కె.ఎస్. విశ్వనాథన్, జిల్లా రెవెన్యూ అధికారి (మిగతా 2లో)

ఉగ్రవాదాన్ని నమ్ముకున్న పాకిస్థాన్ నేడు ఆహారం కోసం అలమటిస్తోంది : మోదీ

భోపాల్: ప్రస్తుతం కొనసాగుతోన్న లోక్‌సభ ఎన్నికలు వచ్చే ఐదేళ్లలో భారతను ప్రపంచ శక్తిగా మారుస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రపంచంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుంటే బలమైన, స్థిర ప్రభుత్వం అవసరమని ఉద్ఘాటించారు. మధ్యప్రదేశ్‌లోని దమోహ్‌లో ఏర్పాటుచేసిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్, దేశ రక్షణ వ్యవస్థను బలహీనపరిచిందని ఆరోపించారు. 'రక్షణ రంగంలో దేశం స్వావలంబన కోసం భాజపా ప్రభుత్వం కృషి చేస్తోంది. ఎన్నో దేశాలకు ఆయుధాలను భారత్ సరఫరా చేస్తోంది. ఫిలిప్పీన్స్‌కు బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణులు ఎగుమతి చేస్తోంది' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పాకిస్థాన్‌ను ఉద్దేశిస్తూ మాట్లాడిన ఆయన.. ఉగ్రవాదులను సరఫరా చేసే పొరుగుదేశం, నేడు పిండి కోసం పాట్లు పడుతోందని విమర్శించారు.

ఫ్రాన్స్ తయారుచేసిన రఫేల్ యుద్ధ విమానాలు భారత్‌కు రావడం విపక్ష పార్టీకి ఇష్టం లేదని కాంగ్రెస్ పార్టీపై ప్రధాని మోదీ విమర్శలు గుప్పించారు. తమ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ఈ క్రమంలోనే పేదలకు ఉచితంగా రేషన్ అందించే కార్యక్రమాన్ని మరో ఐదేళ్లు పొడిగించామన్నారు. దీనిద్వారా దాదాపు 80 కోట్ల మంది లబ్ధి పొందుతారని అన్నారు.

రామజన్మభూమి-బాబ్రీ మసీదు కేసులో కక్షిదారుగా ఉన్న ఇక్బాల్ అన్సారీపై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. (మిగతా 2లో)

నా ప్రచారానికి వైకాపా అడ్డుపడుతోంది.. సునీత

పులివెందుల: మాజీ మంత్రి వివేకా హత్య కేసుపై వ్యాఖ్యలు చేయొద్దని కడప జిల్లా కోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై ఆయన కుమార్తె సునీత స్పందించారు. దీన్ని సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించనున్నట్లు తెలిపారు. "న్యాయం కోసం ప్రజాకోర్టు కోరుతుంటే వైకాపా అడ్డుపడుతోంది. పులివెందులలో నేను ప్రచారం చేయకుండా కేసులు వేస్తున్నారు. వివేకా హత్య అంశంపై వైకాపా నేతలు చాలాసార్లు మాట్లాడారు. మీ ఇళ్ల వద్దకు నేను రాలేకపోతే మన్నించండి. ఎన్నికల్లో షర్మిలను గెలిపించే బాధ్యత ప్రజలదే" అని ఆమె పేర్కొన్నారు.

వివేకా హత్యకేసు అంశంపై సునీత షర్మిల, వివేకా కుమార్తె సునీత, చంద్రబాబు నాయుడు, లోకేశ్, పురందేశ్వరి, పవన్ కల్యాణ్, పులివెందుల తెదేపా అభ్యర్థి బీటెక్ రవి తరచూ మాట్లాడుతున్నారని, వారు ఈ వ్యాఖ్యలు చేయకుండా చూడాలని వైకాపా వైయస్ఆర్ జిల్లా అధ్యక్షుడు సురేష్‌బాబు కడప కోర్టులో పిటిషన్ వేశారు. ప్రతివాదులు, వారి అనుచరులు, ఆయా పార్టీల అభ్యర్థులు ఈ కేసులో అవినాష్ రెడ్డిని హంతకుడిగానూ, సీఎం (మిగతా 2లో)

చంద్రబాబు తరఫున నామినేషన్ వేసిన నారా భువనేశ్వరి

కుప్పం పట్టణం: తెదేపా అధినేత చంద్రబాబు తరఫున ఆయన సతీమణి నారా భువనేశ్వరి నామినేషన్ వేశారు. కుప్పంలో రిటర్నింగ్ అధికారి (ఆర్వో)కి నామినేషన్ పత్రాలను ఆమె సమర్పించారు. అంతకు ముందు భారీ ర్యాలీగా ఆర్వో కార్యాలయం వద్దకు చేరుకున్నారు. తెదేపా, జనసేన, భాజపా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తొలుత నిర్వహించిన ర్యాలీలో కార్యకర్తలను ఉద్దేశించి భువనేశ్వరి మాట్లాడుతూ వైకాపా పాలనలో ఏ వర్గానికీ న్యాయం జరగలేదన్నారు. "రాష్ట్రాభివృద్ధి కోసం చంద్రబాబు రాత్రింబవళ్లు కష్టపడ్డారు. ఆయన హయాంలో పెట్టుబడులకు చాలా మంది ముందుకొచ్చారు. ఇవాళ పరిశ్రమలు రాకపోగా.. ఉన్నవి పోయాయి. కులమతాలు వేరైనా మనమంతా అంధ్రులం. వైకాపా పాలనలో తెదేపా కార్యకర్తలను తీవ్రంగా వేధించారు. రాక్షస పాలన నుంచి ప్రజలు విముక్తి కోరుకుంటున్నారు. ఓటు అనే ఆయుధంతో రాక్షస పాలనను అంతం చేయాలి. అందరం కలిసి ప్రజల ప్రభుత్వాన్ని తీసుకొద్దాం" అని భువనేశ్వరి పిలుపునిచ్చారు.

పవన్ వ్యక్తిగత జీవితంపై మళ్లీ జగన్ విమర్శలు

కాకినాడ: వైఎస్సార్‌సీపీకి ఓటేస్తే రాష్ట్రంలో అమలవుతున్న పథకాలన్నీ కొనసాగుతాయన్నారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. పొరపాటున చంద్రబాబుకు ఓటేస్తే పథకాలన్నీ రద్దవుతాయని అన్నారు. ఫ్యాన్‌కు ఓటేస్తే.. అవ్వతాతలకు రూ.3వేల పెన్షన్ వస్తుందని తెలిపారు. బాబుకు ఓటేస్తే జన్మభూమి కమిటీలతో దోచుకుంటారని విమర్శించారు. ఫ్యాన్‌కు ఓటేస్తే ఇంటింటికి పౌర సేవలు అందుతాయని పేర్కొన్నారు. బాబుకు ఓటేస్తే.. పసుపుపతి నిద్రలేచిన వదలా బొమ్మాళి అంటాడని సీఎం జగన్ మండిపడ్డారు.

'మేమంతా సిద్ధం' బస్సు యాత్ర 18వ రోజు తూర్పు గోదావరి జిల్లాలో కొనసాగుతోంది. ఈ సందర్భంగా కాకినాడ అచ్చంపేట జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో

సీఎం జగన్ ప్రసంగించారు. కాకినాడలో ఉప్పొంగి ప్రవహిస్తున్న నిండు గోదావరి కనిపిస్తోందన్నారు. ఎన్నికలకు కేవలం 25 రోజులే ఉన్నాయని.. జైత్రయాత్రకు సిద్ధమని ప్రజలంతా సింహగర్జన చేస్తున్నారని తెలిపారు. మంచి చేసిన మీ బిడ్డకు తోడుగా ఉండేందుకు మీరంతా సిద్ధమా? అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో పేదల వ్యతిరేక వర్గాన్ని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు.

పెత్తందారుల అనుకూల వర్గానికి, పేదల అనుకూల వర్గానికి క్లాస్ వార్ జరుగుతోందన్నారు సీఎం జగన్. మీరేసే ఓటు.. రాబోయే ఐదేళ్ల భవిష్యత్తని అన్నారు. జగన్‌కు ఓటేస్తే పథకాలన్నీ కొనసాగుతాయని తెలిపారు. ఇప్పటి వరకు రూ. 2 లక్షల 70 వేల కోట్లు పేదల ఖాతాల్లో వేశామని పేర్కొన్నారు. దోచుకోవడం, దాచుకోవడం బాబు మార్క్ పాలన అని మండిపడ్డారు. రెండు ఓట్లు ఫ్యాన్ మీద వేస్తే జగన్ మార్క్ పాలన కొనసాగుతోందన్నారు.

జగన్ ద్వారా అందుతున్న పథకాలు ఇక ముందుకూడా అందాలా.. లేదా? వైఎస్సార్‌సీపీకి ఓటేస్తే జగన్ మార్క్ నచివాలయాలు కొనసాగుతాయి లేకుంటే చంద్రబాబు మార్క్ జన్మభూమి కమిటీలు మళ్లీ వస్తాయి బాబుకు (మిగతా 2లో)

రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై విరుచుకుపడ్డ బృందాకారత్

న్యూఢిల్లీ : కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌పై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రకటనను ఉపసంహరించుకోవాలని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్ కోరారు. ఈ అంశంలో కాంగ్రెస్ అధిష్టానం జోక్యం చేసుకోవాలని సూచించారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యలు అనైతికం, దిగ్భ్రాంతికరం, సిగ్గుచేటని అన్నారు. శుక్రవారం కొచ్చిలో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.

కేరళలోని ఎల్‌డీఎఫ్ ప్రభుత్వానికి నేతృత్వం వహిస్తున్న విజయన్‌పై ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) చర్యలు తీసుకోవాలని వ్యాఖ్యా నించడం కాంగ్రెస్ నేతకు తగదని అన్నారు. ముఖ్యంగా ప్రతిపక్షనేతలు లక్ష్యంగా కేంద్ర దర్యాప్తు సంస్థలు ఇడి, ఆదాయపన్ను శాఖ (ఐటి), సిబిఐ దాడులు చేస్తున్న సమయంలో రాహుల్

వ్యాఖ్యలు ఆక్షేపణీయమని ఆమె అన్నారు.

దేశంలో లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్న సమయంలో ఇద్దరు ముఖ్యమంత్రులను (కేజ్రీవాల్, హేమంత్ సొరెన్) ఇడి అరెస్ట్ చేయడాన్ని గతంలో సిపిఎం ఖండించిందని బృందాకారత్ పేర్కొన్నారు. అలాగే పార్లమెంట్ నుండి రాహుల్ గాంధీని బహిష్కరించడం, కాంగ్రెస్ ఖాతాలను ఫ్రీజ్ చేయడం, గాంధీ కుటుంబం మొత్తాన్ని అవినీతి పరులను చేసే యత్నాలను సిపిఎం తీవ్రంగా వ్యతిరేకించిందని గుర్తు చేశారు. గాంధీ కుటుంబ సభ్యులను అరెస్ట్ చేయాలని సిపిఎం ఎప్పుడూ డిమాండ్ చేయలేదని స్పష్టం చేశారు. సిపిఎం సూత్రప్రాయమైన నిబంధనలకు కట్టుబడి, స్థిరమైన వైఖరిని అవలంబించిందని ఆమె అన్నారు.

ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్, జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సొరెన్‌ల అరెస్టును ఇండియా కూటమి సంయుక్తంగా ఖండించిందన్నారు. ఇండియా కూటమి నేత అయిన రాహుల్ గాంధీ వ్యాఖ్యలు ఆందోళనకరమని అన్నారు. ఈ అంశాన్ని కాంగ్రెస్ అధిష్టానం పరిశీలించాలని ఆమె కోరారు. దేశంలో ప్రతిపక్ష పార్టీలు లేకుండా చేసేందుకు మోదీ ప్రభుత్వం అన్ని అధికారాలను వినియోగిస్తోందని మండిపడ్డారు. రాజ్యాంగ విలువలను కాపాడేందుకు, బిజెపి, ఆర్ఎస్ఎస్‌ల నుండి దేశాన్ని కాపాడేందుకు (మిగతా 2లో)

మెగా బ్రాహ్మణ వివాహ వేదిక
తెలుగు బ్రాహ్మణ వధూవరుల
వివాహ పరిచయ కార్యక్రమం
విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం
9-3-16, పిరాపురం కొలనీ, (కృష్ణా కాలేజ్ జంక్షన్, మెయిన్‌రోడ్డు) విశాఖపట్నం-530003

తేది : 21-04-2024, (ఆదివారం)
సమయం : మధ్యాహ్నం గం. 3.00 ల నుండి సాయంత్రం గం. 5.00 వరకు.
శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు,
హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై,
బెంగుళూరు, పూణే వంటి ప్రముఖ
నగరాలలో పనిచేస్తున్న సుమారు
500 మంది వధూవరుల వివరములతో...
రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు
జనహిత మ్యాట్రిమోనీ
9393949345, 8074541283
Compli

ఈనెల 30వ తేదీన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఈనెల 30వ తేదీన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి ఎం పోలినాయుడు ఒక ప్రకటనలో తెలిపారు, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి ఈనెల 30వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జై సుభద్ర అధ్యక్షతన జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఈ సమావేశం నిర్వహించబడునని సభ్యులందరూ హాజరవల్సిందిగా ఆయన కోరారు.

రెండో రోజు పార్లమెంటుకు 6 నామినేషన్లు
అసెంబ్లీ స్థానాలకు 33

విజయనగరం: జిల్లాలో నామినేషన్ల పర్వం ఊపందుకుంది. రెండో రోజు విజయనగరం పార్లమెంటు స్థానానికి 6, అసెంబ్లీ స్థానాలకు 33 నామినేషన్లు దాఖలయ్యాయి. విజయనగరం పార్లమెంటు స్థానానికి టిడిపి అభ్యర్థిగా కలిశెట్టి అప్పలనాయుడు శుక్రవారం నామినేషన్ వేశారు. ఆయన మొత్తం మూడు సెట్ల నామినేషన్ పత్రాలను, రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మికి అందజేశారు. అదే పార్టీ అభ్యర్థిగా కలిశెట్టి రామలక్ష్మి కూడా రెండు సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థిగా పి.ఆనంద సాగర్ నామినేషన్ వేశారు. అసెంబ్లీ స్థానాలకు సంభందించి విజయనగరం నియోజకవర్గంలో 4, గజపతినగరంలో 8, చీపురుపల్లి లో 3, ఎస్.కోటలో 4, నెల్లిమర్లలో 6, రాజాంలో 2, బొబ్బిలి నియోజకవర్గంలో 6 నామినేషన్లు దాఖలయ్యాయి.

తూర్పులో మూడు నామినేషన్లు దాఖలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం రెండో రోజు తూర్పు నియోజకవర్గ పరిధిలో మూడు నామినేషన్లు దాఖలయ్యాయి. తెదేపా అభ్యర్థులుగా వెలగపూడి రామకృష్ణ బాబు, వెలగపూడి సుజన రెండేసి సెట్లు నామినేషన్లు వేయగా, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి ఇ. హైమవతి ఒక సెట్ నామినేషన్ పత్రాలు రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. జాయింట్ కలెక్టర్, తూర్పు నియోజకవర్గ ఆర్వో కె. మయూర్ అశోక్ అభ్యర్థుల నుంచి తన కార్యాలయంలో నామినేషన్ పత్రాలు స్వీకరించారు.

అమెజాన్ మినీటీవీ ప్రాంతీయ ప్రేక్షకుల కోసం 200 పైగా పాపులర్ డబ్బింగ్ షోలు, సినిమాలతో తమిళ, తెలుగు భాషల కంటెంట్‌లోకి ప్రవేశం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): తన భిన్నత్వము మరియు ఒరిజినల్ మరియు డబ్డ్ కంటెట్ యొక్క గొప్ప ఎంపికలను పేరుగాంచిన అమెజాన్ యొక్క ఉచిత వీడియో ప్రసార సర్వీస్- అమెజాన్ మినీటీవి, ఇప్పుడు తన తాజా ప్రకటనతో మరింత ఎక్కువ ప్రేక్షకులకు ఆసక్తికరమైన వార్తను అందించుటకు సిద్ధం అవుతోంది. తన వ్యాప్తిని విస్తరిస్తూ, ఈ ప్రసార సేవ తమిళ మరియు తెలుగు భాషలలోకి డబ్ చేయబడిన సుమారు 200 పైగా షోలు మరియు చిత్రాల ప్రత్యేకమైన బొకేను ప్రారంభించింది.

డబ్ చేయబడిన టైటిల్స్ యొక్క ఆసక్తికరమైన లైన్-అప్ లో మార్క్యూ మరియు హంటర్-టోటేగా నహి తోడేగా, ఫిజిక్స్ వాలా, యాక్షన్-ప్యాక్డ్ దేశభక్తి సీరీస్ రక్షక్ - ఇండియాస్ బ్రేవ్స్, ఒక యువ రొమాన్స్ సీరీస్ హైవే లవ్ వంటి మినీటీవి యొక్క ఫ్యాన్-ప్రియమైన హిందీ ఒరిజినల్స్ ఉన్నాయి. వీటికి తోడు ప్రేక్షకులు ట్విలైట్, నౌ యూ సీ మి, హంగర్ గేమ్స్ సీరీస్, ది స్టెప్ అప్ ఫ్రాంచైస్, రెడ్ మరియు మరెన్నో టైమ్?లెస్ క్లాసిక్స్ తో సహా తమిళ మరియు తెలుగులోకి డబ్ చేయబడిన హాలీవుడ్ బ్లాక్?బస్టర్ చిత్రాలను ఆనందించవచ్చు. సంపూర్ణ కంటెంట్ అందించే ప్రయత్నములో, ఈ సర్వీస్ వినియోగదారులకు తమిళ మరియు తెలుగు భాషలలోకి డబ్ చేయబడిన కొరియన్, టర్కిష్ మరియు మాండరిన్ షోలు కూడా అందిస్తుంది.

అమోఘ్ దుసాద్, హెడ్ ఆఫ్ కంటెంట్, అమెజాన్ మినీటీవి తన అభిప్రాయాలను ఈ విధంగా పంచుకున్నారు, "అమెజాన్ మినీటీవి వద్ద ప్రేక్షకులకు ఒక వ్యక్తిగతీకరించిన మరియు లీనమయ్యే అనుభవాన్ని అందించడం మా లక్ష్యం. మేము మా ప్రేక్షకుల భిన్నమైన ఎంపికలను నెరవేర్చడము మరియు ప్రతి ఒక్కరు తమకు ఇష్టమైన షోలు మరియు చిత్రాలను తాము కోరుకున్న భాషలో ఆనందిస్తారని నిర్ధారించడము మా ఉద్దేశము. ప్రేక్షకులు భిన్నమైన జోనర్స్ లో మా విస్తరించే ఒరిజినల్ మరియు డబ్డ్ కంటెంట్ యొక్క లైబ్రరీలో నిమగ్నం అవుతారని మేము నమ్మకంగా ఉన్నాము."

వైసీపీ లో కష్టపడిన వారికి గుర్తింపులేకనే తెలుగుదేశం లోకి చేరాం - అక్కరమాని

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లో కష్టపడిన వారికి గుర్తింపు లేకనే తాము తెలుగుదేశంపార్టీ లోకి చేరామని టీడీపీ నాయకురాలు, విఎంఆర్ డిఏ అధ్యక్షురాలు అక్కరమాని విజయనిర్మల అన్నారు. వైఎస్ఆర్ సి పి కి రాజీనామా చేసిన అక్కరమాని విజయనిర్మల ఆమె భర్త, వైసీపీ నాయకులు అక్కరమాని వెంకటరావు గురువారం తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సమక్షం లో తెలుగుదేశం పార్టీ లోకి చేరారు. అనంతరం శుక్రవారం తన స్వగ్రామం భీమిలి జోన్ తగరపువలస పరిధి సంగివలస వచ్చినవారికి స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ

సందర్భం గా ఆమె మాట్లాడుతూ మాట తప్పను, మడమ తిప్పను అని చెప్పిన ముఖ్యమంత్రి జగన్ ప్రజలను మోసం చేసారని ఆమె ఆరోపించారు. మహిళా పక్ష పాతిని అంటూ చెప్తునే బీసీ మహిళలకు జగన్ అన్యాయం చేసారని ఆమె ఆరోపించారు.

పార్టీ కోసం అహర్నిశలు కష్ట పడిన తనకు గుర్తింపు లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖ తూర్పు నియోజకవర్గం లో పార్టీ పరం గా కార్పోరేటర్ల గెలుపునకు తాము తీవ్రంగా శ్రమించామని ఆమె గుర్తు చేసారు వైసీపీ లో కష్టపడినా వారికి గుర్తింపు లేక అవమానాలు భరించలేకనే తాము తెలుగుదేశం లో చేరామని ఆమె స్పష్టం చేశారు భీమిలి లో కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు విజయం ఖాయం అయిపోయిందని, అయితే ఆయనకు అత్యధిక మెజార్టీ వచ్చేందుకు తాము కృషి చేస్తామని ఆమె అన్నారు.

నాన్న వదిలేసి వెళ్లిన ఆ చేతి ముద్రలు... నన్ను వెంటాడుతూనే ఉన్నయ్

నాన్న వయస్సు పెరిగేకొద్దీ శరీరం కూడా బాగా బలహీనపడిపోయింది గదిలోనే అటూఇటూ నడవడానికి గోడ ఆసరా అవసరమవుతోంది తన చేతులు పడినచోట గోడ మీద ఆ ముద్రలు పడుతున్నాయి.

నా భార్యకు అది చిరాకు తరచూ నాతో చెబుతోంది గోడలు మురికిగా కనిపిస్తున్నాయనేది ఆమె కంప్లయింట్ ఓరోజు ఆయనకు బాగా తలనొప్పి ఉండటంతో తలకు కొంత నూనె పట్టించి కాసేపు మసాజ్ చేసుకున్నాడు అవే చేతులతో గోడను పట్టుకుని నడిచేసరికి ఆ ముద్రలు మరింత స్పష్టంగా పడ్డాయి గోడ మీద

నా భార్య నామీద అరిచింది నేనూ సహనం కోల్పోయి నాన్న మీద అరిచాను నడిచేటప్పుడు అలా గోడను పట్టుకోకు అని గట్టిగా కేకలేశాను. గాయపడ్డట్టుగా తన కళ్లు నావైపు అదోలా చూశాడు. నాకే సిగ్గనిపించింది. ఏం మాట్లాడాలో ఇక తెలియలేదు.

ఆ తరువాత గోడలను పట్టుకుని నడవగా చూడలేదు నేను ఓరోజు బ్యాలెన్స్ తప్పి పడిపోయాడు. మంచం మీద పడిపోయాడు. తరువాత కొన్నాళ్లకే కన్నుమూశాడు. నాలో అదే దోషభావన ఆరోజు తను నావైపు చూసిన చూపు నన్ను వెంటాడుతూనే ఉంది. నన్ను నేను క్షమించుకోలేకపోతున్నా.

కొన్నాళ్లకు మా ఇంటికి రంగులు వేయించాలని నిర్ణయించుకున్నాం. పెయింటర్స్ వచ్చారు. తాతను బాగా ప్రేమించే నా కొడుకు నాన్న వదిలేసి వెళ్లిన ఆ గోడ మీద మాత్రం కొత్త పెయింట్ వేయకుండా అడ్డుకున్నాడు అరిచాడు.

ఆ పెయింటర్స్ సీనియర్లు, క్రియేటివ్ కూడా మీ తాత చేతిముద్రలు చెరిగిపోకుండా చూస్తాం, వాటి చుట్టూ సర్కిళ్లు గీసి, డిజైన్లు వేసి, ఓ ఫోటో ఫ్రేములా మార్చి ఇస్తాం సరేనా అని సముదాయించారు.

అలాగే చేశారు. ఇప్పుడు ఆ చేతి ముద్రలు మా ఇంట్లో ఓ భాగం ఆ డిజైన్‌ను మా ఇంటికొచ్చినవాళ్లు అభినందించేవాళ్లు. వాళ్లకు అసలు కథ తెలియదు తెలిస్తే నన్ను ఎంత అసహ్యించుకునేవాళ్లో.

కాలం ఆగదు కదా, వేగంగా తిరుగుతూనే ఉంది. నాకూ వయస్సు మీద పడింది. శరీరం నా అదుపులో ఉండటం లేదు కొన్నిసార్లు నాకిప్పుడు అదే గోడ ఆసరా కావల్సి వస్తోంది. నాన్న పడిన బాధ ఏమిటో నాకిప్పుడు తెలిసొస్తోంది.

ఎందుకనిపించిందో తెలియదు, గోడ ఆసరా లేకుండానే నడవటానికి ప్రయత్నిస్తున్నాను. ఓరోజు అది చూసి మా అబ్బాయి పరుగున వచ్చాడు, నా భుజాలు పట్టుకున్నాడు. గోడ ఆసరా లేకుండా అస్సలు నడవొద్దు, పడిపోతవ్ అని మందలించాడు.

మనవరాలు వచ్చింది, నీ చేయి నా భుజాల మీద వేసి నడువు తాతా అంది ప్రేమగా నాలో దుఖం పొంగుకొచ్చింది. అసలే తండ్రిని నేనే పోగొట్టుకున్నాననే ఫీలింగు, అలాంటి ధోరణి ఏమాత్రం చూపించని నా పిల్లలు నేను ఆ రోజు నాన్న మీద అరవకపోతే ఇంకొన్నాళ్లు బతికేవాడు కదా అనే బాధ.

నా మనవరాలు మెల్లిగా నన్ను నడిపించుకు వెళ్లి సోఫాలో కూర్చోబెట్టింది. తన డ్రాయింగ్ బుక్ తీసి చూపించింది. గదిలోని గోడ మీద నాన్న చేతిముద్రలనే ఆమె డ్రాయింగ్ బుక్‌లో గీసింది. టీచర్ బాగా అభినందించిందని చెప్పింది. 'పిల్లలు పెద్దల్ని ఇలా గౌరవించడం మన సంస్కృతి' అని రాసిందామె ఆ స్కెచ్ మీద

నా గదిలోకి వచ్చి పడుకున్నాను. మౌనంగా రోదిస్తున్నాను. నన్ను వదిలి వెళ్లిపోయిన నాన్నను క్షమించమని పదే పదే ప్రార్థిస్తున్నాను. తరువాత మెల్లగా నిద్ర పట్టేసింది ఏమో. తరువాత ఏమైందో నాకు తెలియదు. నా ఆత్మ నాన్న వైపే వేగంగా పయనిస్తున్నట్టే ఉంది (ఓ మిత్రుడు పంపించిన ఇంగ్లిష్ పోస్టుకు తెలుగు అనువాదం ఇది.)

పంచాంగం

శనివారం 20-04-2024
క్రోధి నామ సంవత్సరము
ఉత్తరాయణం, వసంత ఋతువు
చైత్రమాసం

తిథి	: శు. ద్వాదశి రా. 10.38
నక్షత్రం	: పుబ్బ ప. 02.25
వర్జ్యం	: రా. 10.25 ల 12.11

ఈ నెల 25 న గురుకుల విద్యాలయాల ప్రవేశ పరీక్ష

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాలలో విద్యార్థుల ప్రవేశాల నిమిత్తం ఈ నెల 25 వ తేదీ న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు గురుకుల విద్యాలయాల జిల్లా సమన్వయ కర్త, స్థానిక గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ కోడి రాంబాబు తెలిపారు. స్థానికం గా శుక్రవారం విడుదల చేసిన పత్రిక ప్రకటన లో ఆయన పేర్కొంటూ ఏపీ గురుకుల విద్యాలయ సంస్థ ఆధ్వర్యంలో 2024-25 విద్యా సంవత్సరం కు పాఠశాలలు,జూనియర్, డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాల నిమిత్తం ఈ నెల 25 ఉదయం 10 నుండి 12 గంటల వరకు 5,6,7,8తరగతులకు (ఏపీఆర్ఎస్ కాట్), జూనియర్, డిగ్రీ కళాశాల లకు (ఏపీ ఆర్ జె సి, డీసీ సెట్ -2024) మధ్యాహ్నం 2.30 నిమిషాల నుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రవేశ పరీక్షలు నిర్వహించనున్నామని, విద్యార్థులు తమ హాల్ టికెట్లను డౌన్ లోడ్ చేసుకోవాలని పరీక్షా కేంద్రానికి గంట ముందుగా హాజరు కావాలని ఆయన ఆ ప్రకటన లో స్పష్టం చేసారు.

జిల్లాలో పార్లమెంట్ కు 4, అసెంబ్లీకి 6 నామినేషన్లు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): సాధారణ ఎన్నికలలో శుక్రవారం జిల్లాలో అనకాపల్లి లోక్ సభకు 4గురు అభ్యర్థులు, 4 శాసనసభ స్థానాలకు 6గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. మాడుగుల నియోజకవర్గం నుండి కరణం తిరుపతిరావు (స్వతంత్ర), పైలా ప్రసాదరావు (టిడిపి), పైలా ఈవీఎస్ నాయుడు (టిడిపి) ముగ్గురు అభ్యర్థులు, అనకాపల్లి నియోజకవర్గం నుండి కొణతాల రామకృష్ణ (జనసేన పార్టీ), నర్సీపట్నం నుండి చింతకాయల అయ్యన్న పాత్రుడు (టిడిపి) ఎలమంచిలి నుండి యు.వి.రమణమూర్తి రాజు (వైకాపా) నామినేషన్లు దాఖలు చేశారు.

(మొదటి పేజీ తరువాయిలు)

ఆర్థిక లావాదేవీలపై పటిష్ట నిఘా : నీనా నిగం

కె. మోహన్ కుమార్, ఇతర విభాగాల ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొని ఆయా విభాగాల ఆధ్వర్యంలో చేపట్టిన చర్యల గురించి చెప్పారు.

జిల్లాలో పటిష్ట చర్యలు తీసుకుంటున్నాం : జిల్లా కలెక్టర్

సమావేశంలో భాగంగా ముందుగా జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున జిల్లాలో చేపట్టిన చర్యల గురించి అధికారుల బృందానికి వివరించారు. 11 చోట్ల చెక్ పోస్టులు పెట్టామని, విసృత తనిఖీలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు వస్తు, ధన రూపేణా రూ.4.92 కోట్ల నగదును సీజ్ చేశామని తెలిపారు. మొత్తం 110 రకాల బృందాలు క్షేత్ర స్థాయిలో పని చేస్తున్నాయని, నగదు తరలింపు, మద్యం రవాణాపై నిఘా ఉంచుతున్నాయన్నారు. 24/7 పని చేసేలా కంట్రోల్ రూమ్ నుంచి సేవలందిస్తున్నామని పేర్కొన్నారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్ట చర్యలు చేపట్టామని, అందులో భాగంగా 16 మంది నోడల్ అధికారులను నియమించామని చెప్పారు. 502 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించామని, 1457 కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ పెట్టేందుకు ఏర్పాట్లు చేశామని వివరించారు. మొత్తం 892 ప్రాంతాల్లో 1991 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, సంబందిత చర్యలు తీసుకున్నామని అధికారుల బృందానికి తెలియజేశారు. ఏడుగురు ఆర్వోలు, 23 మంది ఏఆర్వోలను అందుబాటులో ఉంచామని చెప్పారు. సీ-విజిల్ ద్వారా 388 వినతులు రాగా 285ని నిర్ణీత సమయంలో పరిష్కరించామని వెల్లడించారు. సంబంధంలేని మరొక 103ని డ్రాప్ చేశామని స్పష్టం చేశారు. సింగిల్ విండో విధానంలో సులభంగా అనుమతులు మంజూరు చేస్తున్నామని, ఇప్పటి వరకు 223 వినతులు నమోదు కాగా 140కి అనుమతులు జారీ చేశామని చెప్పారు. 68ని తిరస్కరించామని, మరొక 9 ప్రోగ్రస్లో ఉన్నాయని వివరించారు. ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించిన ఘటనల్లో 59 ఎఫ్.ఐ.ఆర్.లు నమోదయ్యాయన్నారు. ఉద్యోగులు, వాలంటీర్లు మొత్తం 68 మందిపై చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలకు జిల్లాలో పటిష్ట చర్యలు చేపడుతున్నామని అధికారుల బృందానికి కలెక్టర్ వివరించారు.

నిష్పక్షపాతంగా వ్యవహరించాలి : రాష్ట్ర వ్యయ పరిశీలకులు

ఈ సందర్భంగా రాష్ట్ర వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నిబంధనలను అధికారులంతా తు.చ. పాటించాలని సూచించారు. ఒకరికొకరు సహకరించుకుంటూ ఎన్నికలను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. సమాచార లోపం తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏమైనా సందేహాలుంటే రాష్ట్ర, జిల్లా స్థాయి ఎన్నికల అధికారులతో సంప్రదింపులు చేసి నివృత్తి చేసుకోవాలన్నారు. పార్టీలు గానీ, అభ్యర్థులు గానీ అనధికారికంగా ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయడానికి వీలులేదని, వారు చేసే ఆర్థిక లావాదేవీలపై నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులు అందరిపట్లా ఒకేలా వ్యవహరించాలని సూచించారు. ప్రత్యేక గ్రీవెన్స్ కమిటీ ద్వారా సాధారణ పౌరుల నుంచి జప్తు చేసిన నగదును ఆధారాలను పరిశీలించి త్వరితగతిన వెనక్కి ఇచ్చేయాలని సూచించారు. ఆయా విభాగాల ఆధ్వర్యంలో జప్తు చేసిన నగదు, వస్తువుల వివరాలను ఈ.ఎస్.ఎం.ఎస్. పోర్టల్ లో ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు. బ్యాంకు లావాదేవీలపై నిరంతర పర్యవేక్షణ ఉండేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ క్రమంలో పోలీస్, రెవెన్యూ, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో, డీఆర్ఐ, పోస్టల్, కస్టమ్స్, ఇన్ కం టాక్స్, బ్యాంకు అధికారులు ఆయా విభాగాల ఆధ్వర్యంలో ఇప్పటి వరకు చేపట్టిన చర్యల గురించి వివరించారు.

ఉగ్రవాదాన్ని నమ్ముకున్న పాకిస్థాన్ నేడు ఆహారం కోసం అలమటిస్తోంది : మోదీ

అయోధ్యలో రామమందిర ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం ఆహ్వానాన్ని ఆయన అంగీకరించడం గొప్ప విషయమన్నారు. అదే కాంగ్రెస్ పార్టీ ఆ కార్యక్రమానికి దూరంగా ఉండటంపై ప్రధాని మోదీ విమర్శలు గుప్పించారు.

నా ప్రచారానికి వైకాపా అడ్డుపడుతోంది.. సునీత

జగన్ ఆయన్ను కాపాడుతున్నట్లు గానూ వ్యాఖ్యానిస్తున్నారన్నారు. ఇలా వారి ప్రతిష్ఠకు భంగం కలిగించేవి, వ్యాఖ్యలు చేయరాదని కోర్టు గురువారం ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 30కు వాయిదా వేస్తూ కడప జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీదేవి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు.

పవన్ వ్యక్తిగత జీవితంపై మళ్లీ జగన్ విమర్శలు

ఓటేస్తే జన్మభూమి కమిటీలతో దోచుకుంటారు. ఓటేయడంలో పొరపాటు చేస్తే చంద్రముఖి నిద్ర లేచి మీ పిల్లల భవిష్యత్తు నాశనం చేస్తుంది.

మంచి చేసిన మీ బిడ్డ పాలనా కావాలా?

ఫ్యాన్‌కు ఓటేస్తేనే రైతు భరోసా, ఉచిత పంటల భీమా. ఫ్యాన్‌కు ఓటేస్తేనే.. పగటిపైట 9 గంటల ఉచిత విద్యుత్. వైఎస్సార్‌సీపీకి ఓటేస్తేనే.. సకాలంలో ఇన్‌పుట్ సబ్సిడీ. ఫ్యాన్‌కు ఓటేస్తేనే..పిల్లల చదువులకు ఇబ్బంది లేకుండా అమ్మొడి, విద్యాదీవెన, వసతిదీవెన. ఫ్యాన్‌కు ఓటేస్తేనే..కాపు నేస్తం కొనసాగింపు. ఫ్యాన్‌కు ఓటేస్తేనే..నామినేటెడ్ పదవుల్లో మహిళలకు ప్రాధాన్యం. మంచి చేసిన మీ బిడ్డ పాలనా కావాలా?. పెత్తందారులతో కలిసి దోచుకునే కూటమి పాలన కావాలా?.

14 ఏళ్లలో బాబు చేసిన మంచి పని కూడా లేదు. చంద్రబాబు పేరు చెప్తే ఒక్క పథకమైనా గుర్తుకొస్తుందా? దత్తపుత్రుడు టికెట్లు ఇస్తే ఏర్పడిన కూటమి కాదు. బాబు ప్రయోజనం కోసం ఎక్కడ కావాలంటే అక్కడ నిలబడుతున్నాడు. దత్తపుత్రుడికి ఎక్కడ టికెట్ ఇవ్వాలో కూడా బాబే నిర్ణయిస్తాడు. జ్వరం వస్తే పిఠాపురం వదిలి హైదరాబాద్ పారిపోయాడు

బాబు సిట్ అంటే పవన్ సిట్.. స్టాండ్ అంటే పవన్ స్టాండ్

ప్యాకేజీ స్టార్‌కు పెళ్లిళ్లే కాదు.. నియయోజకవర్గాలు కూడా నాలుగు అయ్యాయి. చంద్రబాబు తన సంకలోని పిల్లిని పిఠాపురంలో వదిలాడు. జ్వరం వస్తే ప్యాకేజీ స్టార్ పిఠాపురం వదిలేసి హైదరాబాద్ పారిపోయే రకం. బీఫామ్ బీజేపీ, కాంగ్రెస్, గాజుగ్లాస్‌దే అయినా..యూనిఫామ్ మాత్రం చంద్రబాబుదే. రాష్ట్రాన్ని హెూల్‌సేల్‌గా దోచుకునేందుకు చంద్రబాబు రాజకీయాలు చేస్తున్నారు. బాబు పొడవమంటే పురందేశ్వరి తన తండ్రినే వెన్నుపోటు పొడిచింది. బాబు ఎవరికి సీటు ఇమ్మంటే పురందేశ్వరి వారికే ఇస్తుంది.

నక్కలు, తోడేళ్లు కూటమిగా వస్తున్నాయి.

ఎవరు ఉంటే మీ ఇంటికి మంచి జరుగుతుందో ఆలోచించి ఓటేయండి. ఫ్యాన్‌కు ఓటేస్తే పథకాలు అన్నీ కొనసాగుతాయి. కూటమికి ఓటేస్తే పథకాలన్నీ ముగిసిపోతాయి. చంద్రబాబు సాధ్యం కాని హామీ ఇస్తున్నారు. మంచి చేసిన మీ బిడ్డ పాలన కావాలా? పెత్తందారులతో కలిసి దోచుకునే కూటమి కావాలా. గత ఎన్నికల్లో మాకు ఓటు వేయని వారికి కూడా మంచి చేశాం.

మీరే నాస్టార్ క్యాంపెయినర్లు

నా మీద వేయడానికి చంద్రబాబుకు గులకరాళ్లే మిగిలాయి. మీరే నాస్టార్ క్యాంపెయినర్లు. రైతు రుణమాఫీ చేస్తానన్నాడు.. చేశాడా? పొదుపు సంఘాల రుణాలు మాఫీ చేస్తా అన్నాడు.. చేశాడా? ఆడబిడ్డ పుడితే రూ. 25 వేలు డిపాజిట్ చేస్తానన్నాడు.. చేశాడా?

ఇదే కూటమి మళ్లీ మోసం చేసేందుకు వస్తోంది. నమ్మొద్దు

10 వేల కోట్లతో బీసీ సబ్‌ప్లాన్ అన్నాడు.. చేశాడా? సింగపూర్‌ను మించి అభివృద్ధి చేస్తానన్నాడు.. చేశాడా? ప్రతి నగరంలో హైటెక్ సిటీ నిర్మిస్తానన్నాడు.. నిర్మించాడా? అర్హులకు మూడు సెంట్ల స్థలం ఇస్తానన్నాడు.. ఇచ్చాడా? ఇదే కూటమి మళ్లీ మోసం చేసేందుకు వస్తోంది. నమ్మొద్దు. సూపర్ సిక్స్, సెవెన్ అంటున్నాడు. ఆ మోసగాళ్ల నుంచి రాష్ట్రాన్ని కాపాడేందుకు మీరంతా సిద్ధమా?

రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై విరుచుకుపడ్డ బృందాకారంత్

సిపిఎం ఇండియా కూటమిలో చేరాలని నిర్ణయించుకుందని అన్నారు.విచారణ జరుగుతున్న సమయంలో విజయన్ కుమార్తె వీణ అంశంపై రాహుల్ వ్యాఖ్యానించడం సరికాదని బృందాకరత్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల కోసం పార్లమెంటులో తమ గళాన్ని వినిపించడంలో యుడిఎఫ్ ఎంపిలు విఫలమయ్యారని మండిపడ్డారు.

విశాఖ సమాచారమ్

శనివారం 20-04-2024

ఈగల మోతను మించిన ప్రచారం

ఎన్నికల ప్రచారం భరించలేని ఈగల మోతను తలపిస్తోంది. అన్ని రాజకీయ పార్టీలకు చెందిన వాహనాలు అధిక శబ్దం చేసే మైకులతో ప్రతీ నిమిషం జనాలకు హోరెత్తిస్తున్నాయి.

ఎన్నికల కమీషన్ నిర్దేశించిన పది డెసిబల్స్ ధ్వని స్థాయిని మించి మైకులు అత్యధిక శబ్దంతో వీధుల్లో ప్రతిధ్వనిస్తున్నాయి. ఈ శబ్ద కాలుష్యానికి తట్టుకోలేక కొన్నిచోట్ల ప్రజలు ఆ పార్టీ అభ్యర్థిని తిట్టుకోవడం కూడా జరుగుతోంది. అయితే అభ్యర్థి కిరాయికి మనుష్యులను పెట్టుకోగలడు కానీ వారి బుద్ధిని, జ్ఞానాన్ని నియంత్రించజాలడు. ఎన్నికల ప్రచార యంత్రాంగాన్ని ప్రతీ అభ్యర్థి సరిచూసుకోవలసిన అవసరం చాలా ఉంది. ఎన్నికల కమీషన్ ప్రతినిధులు అభ్యర్థులు చేసే ప్రచార వ్యయం, ఇతరత్రా వ్యయాలపై నిశితమైన దృష్టిని కేంద్రీకరించారు. అధికార పార్టీకి చెందిన అభ్యర్థులు బహుశా తమకు ఇవేవి వర్తించవని భావిస్తూ ఉండవచ్చు. కానీ ప్రతిపక్షాలకు చెందిన ఏజెంట్లు తీసే వీడియోలు కూడా ఈసీ పరిగణనలోకి తీసుకుంటుంది.

అనుకోకుండా భౌగోళిక వాతావరణంలో ఉష్ణోగ్రతల తీవ్రత ప్రతీ గంటకు పెరుగుతోంది. డబ్బుకోసం ప్రచారంలో పాల్గొనే వ్యక్తులు ఆరోగ్యాన్ని కాపాడుకోలేక పోతే వారిని ప్రచారానికి వాడుకునేవారు పట్టించుకోరు. రోజుకు 200 రూపాయల నగదు, బిర్యానీ ఇస్తుంటే ఆటోలలోను, వ్యాన్లలోను ఎక్కి అమాయకులు అనేక మంది జెండాలు చేతబూని కిరాయి ప్రచారం చేస్తున్నారు. వీరు అధికంగా ఎండబారిన పడుతున్నారు. వడదెబ్బకు ఆసుపత్రులలో చేరుతున్న వారి సంఖ్య కూడా క్రమంగా పెరుగుతోంది.

మోటార్ సైకిల్ ర్యాలీలు, సైకిల్ ర్యాలీలు, నడక ర్యాలీలు ప్రచారంలో కీలకపాత్ర పోషించబోతున్నాయి. ఏదో విధంగా ఓటర్లను ఆకర్షించాలనే తాపత్రయంతో స్వతంత్ర అభ్యర్థులు కూడా ప్రచారం గట్టిగానే చేస్తున్నారు. పట్టుమని 10 మంది అభిమానులు లేని వ్యక్తులు కూడా స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు వేసి తమదైన శైలిలో ప్రచారం చేస్తున్నారు. మూడో రోజు ముగిసే సరికి నామినేషన్ల జోరు ఊపందుకుంది. అన్ని పోటీ స్థానాలకు అభ్యర్థుల సంఖ్య 10ని దాటింది.

గతంలో బలమైన అభ్యర్థులను దృష్టిలో పెట్టుకొని, వారికి తమ సామాజిక వర్గం ద్వారానో, కార్మిక వర్గం ద్వారానో లేదా ఇతర విధానాలలోనో కొందరు వ్యక్తులు స్వతంత్రులుగా నామినేషన్లు వేసి ప్రత్యర్థులకు తలనొప్పిగా మారేవారు. దీంతో సదరు ప్రధాన పార్టీల అభ్యర్థులు స్వతంత్రులను వివిధ రకాలుగా బుజ్జగించి వారిని తమతో కలిసి పనిచేయించుకోవడమో లేదా నిశ్శబ్దంగా ఉండడమో చేసేందుకు ప్రయత్నించేవారు. ఇటువంటి నేపథ్యంలోనే ఓడిపోతామనుకునే ప్రధాన పార్టీల అభ్యర్థులు ఆఖరి నిమిషంలో స్వతంత్రులను హత్య చేయించి అక్కడ ఎన్నిక రద్దయ్యేలా చేసేవారు. ఎన్నికల కమీషన్ ఈ విషయంలో సంస్కరణలు తీసుకువచ్చి ఎక్కడైనా అభ్యర్థి మరణిస్తే అక్కడ ఎన్నిక రద్దు చేయకుండాను, వాయిదా వేయకుండాను నిబంధనలు మార్చింది. అప్పటి నుండి అభ్యర్థులు హత్యలకు గురి కాకుండా సురక్షితంగా ఉంటున్నారు. స్వతంత్ర అభ్యర్థులలో తాము రాజకీయ నాయకులమని ప్రచారం చేసుకోవడం కొందరి ఆలోచన అయితే ఈ వంకన చందాలు వసూలు చేసి సొమ్ము కూడబెట్టుకోవడం మరికొందరి ఆలోచన. నామినేషన్ వేసిన అభ్యర్థులు స్థానికంగా ఉండే వర్తకులు, పారిశ్రామిక వేత్తలు, బంధువులు, ఇతరత్రా పెద్దలను ఆశ్రయించడం పరిపాటిగా మారింది. కొందరు స్వతంత్ర అభ్యర్థులు దానిని ఒక వ్యసనంగా మార్చుకొని ప్రతీ ఎన్నికలలోను విధిగా పోటీ చేస్తారు. వీరు నిరంతరం రాజకీయ నాయకులుగానే తమను తాము చెప్పుకుంటూ హడావుడి చేస్తూ ఉంటారు. తాము ఎలాంటి పరిస్థితులలోను గెలవమని, పొరపాటునో- గ్రహపాటునో తమకు కూడా కొన్ని ఓట్లు పడతాయని, దానినే తమ బలంగా వచ్చే ఎన్నికలకు ప్రచార ఆయుధంగా వాడుకోవచ్చని, తమకు ఓట్లు వేసిన వారంతా తమ వెంట ఉన్నారనే ధీమాను వీరు వ్యక్తం చేస్తూ ఉంటారు.

విశాఖ ఓటర్లు డబ్బు తీసుకొని ఓట్లు వెయ్యరని, విలువలు గల వ్యక్తులకు మద్దతునిస్తారని గడచిన ఎన్నికలు రుజువు చేస్తున్నాయి. నిజాయితీపరుడైన పోలీస్ అధికారిగా పేరు తెచ్చుకున్న సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వి.వి.లక్ష్మీనారాయణ 2019 సార్వత్రిక ఎన్నికలలో విశాఖపట్నం లోక్‌సభ అభ్యర్థిగా జనసేన తరపున పోటీ చేస్తే దాదాపు 3 లక్షల మంది ఓటర్లు స్వచ్ఛందంగా ఆయనకు ఓటు వేసి మద్దతు పలికారు. ఇప్పుడు మళ్లీ ఆయన విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గం నుండి శాసనసభకు పోటీ చేసేందుకు సమాయత్తమవుతున్నారు. రెండు బలమైన పార్టీల అభ్యర్థులను ఆత్మవిశ్వాసంతో, ఓటర్లపై గల అపార నమ్మకంతో ఆయన తలపాగా బిగించారు. ఉద్యోగ విరమణ అనంతరం రైతుగా అవతారమెత్తి వ్యవసాయంపై రైతులో అవగాహన కల్పిస్తూ రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా పర్యటిస్తూ రైతుమిత్రగా, విద్యార్థిమిత్రగా, ఆదర్శ యువతరానికి ప్రతినిధిగా లక్షలాది మందికి చేరువైన లక్ష్మీనారాయణ తమతో పాటు నిజాయితీ గల వ్యక్తులందరికీ అవకాశం కల్పించేందుకు జై భారత్ నేషనల్ పార్టీ స్థాపించి తద్వారా ఈ ఎన్నికలలో బలమైన పోటీనిస్తున్నారు.

అట్టహాసంగా కొణతాల నామినేషన్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి టిడిపి బిజెపి జనసేన ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కొణతాల రామకృష్ణ నామినేషన్ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. శుక్రవారం స్థానిక రింగ్ రోడ్ లో ఉన్న జనసేన పార్టీ కార్యాలయం నుండి జనసేన తెలుగుదేశం బిజెపి నాయకులు కార్యకర్తలతో రామకృష్ణ భారీ ఎత్తున ర్యాలీనడుమ నామినేషన్ వేసేందుకు తరలి వెళ్లారు. రింగ్ రోడ్డు నుండి ప్రారంభమైన ర్యాలీ పులి వేషాలు, చిడతలు తప్పేడు గుళు ళ, తీన్మార్ డప్పులతో కార్యకర్తల కేరింతలతో ఉత్సాహ భరితంగా మెయిన్ రోడ్డు గుండా సాగింది. ర్యాలీలో రామకృష్ణ నడుస్తూ రోడ్డుకు ఇరువైపులా ఉన్న వ్యాపారస్తులకు ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఆయనతోపాటు మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, సీఎం రమేష్ తనయుడు రిత్విక్, దాడి జైవీర్, కోట్ని బాలాజి, సబ్బవరపు మహేష్, ఉగ్గినరమణమూర్తి బిజెపి టిడిపి నాయకులు ర్యాలీలో పాల్గొన్నారు. నియోజకవర్గం నలుమూలల నుండి తరలివచ్చిన మహిళలు, యువకులు ర్యాలీలో పాల్గొని జనసేనకు, రామకృష్ణకు జేజేలు పలికారు. మన గుర్తు గాజు గ్లాస్ మన అభ్యర్థి కొణతాల అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. కిలోమీటర్ పొడవున ర్యాలీ ఉత్సాహ భరితంగా సాగింది. గుండాల జంక్షన్ వద్ద ర్యాలీ చేరుకున్న అనంతరం అసెంబ్లీ అభ్యర్థి కొణతాల రామకృష్ణ రిటర్నింగ్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ర్యాలీలో పాల్గొన్న పార్టీ శ్రేణులను అభిమానులను ఉద్దేశించి రామకృష్ణ మాట్లాడారు. మండు టెండను సైతం లెక్కచేయకుండా ర్యాలీలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి జనసైనికులకు వీర మహిళలకు తెలుగుదేశం బిజెపి నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. పట్టణ డిఎస్పి అప్పలరాజు సీఐ శంకర్రావు సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

అన్ని దారులూ యలమంచిలి వైపే

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): తమ అభిమాన నేత యువి రమణమూర్తి 2024 సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా వైసీపీ నుంచి మరలా ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ కార్యక్రమానికి యలమంచిలి నియోజకవర్గం నాలుగు మండలాల నుంచి వృద్ధులు, పురుషులు, మహిళలు తండోప తండాలుగా నియోజకవర్గ కేంద్రమైన యలమంచిలికి వివిధ వాహనాలలో తరలివచ్చి పార్టీ కార్యాలయంలో కన్నబాబు రాజు కలిసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి గాంధీనగర్ లో గల వైసీపీ పార్టీ కార్యాలయం రోడ్డు మీదగా ఎల్ ఐసి బిల్డింగ్ వద్ద పాత జాతీయ రహదారి నుంచి దిమిలి రోడ్డు వరకు ఎండను సైతం లెక్క చేయకుండా జనాలతో కిక్కిరిసిపోయింది. నామినేషన్ వేసిన అనంతరం కన్నబాబు రాజు తిరిగి వచ్చి తన నామినేషన్ కి వచ్చిన వారితో మాట్లాడుతూ మీరంటే నాకు అభిమానం కార్యకర్తలు వయస్సుతో సంభందం లేకుండా వృద్ధులు కూడా వచ్చి తనకు మద్దతు తెలిపినందుకు కృతజ్ఞతలు తెలియజేసారు.

ఎండ వేడి అధికంగా ఉందని ప్రజలంతా ఎండలో ఎక్కువ సేపు ఉండటం తనకు ఇబ్బందిగా ఉందని తెలపడంతో కార్యకర్తలు మరింత ఉత్సాహంగా జై కన్నబాబు... జై జై కన్నబాబు అంటూ నినాదాలు చేస్తూ కేరింతలతో హోరెత్తించారు.

ఉపాధి కూలీలతో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మశ్రీ

రావికమతం, (విశాఖ సమాచారమ్): ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా చోడవరం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం ధర్మశ్రీ వివిధ గ్రామాల్లో విస్తృత పర్యటన చేస్తున్నారు. వివిధ వర్గాలతో ఆత్మీయ సమావేశాలు నిర్వహించి మద్దతు కోరుతున్నారు. దానిలో భాగంగా శుక్రవారం రావికమతం మండలం మర్రివలస, కొత్తకోట గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించి అక్కడ కూలీలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా వారందరికీ మజ్జిగ పంపిణీ చేసిన ఆయన రానున్న ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరు మరోసారి తనకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రావికమతం మండలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతి ఒక్కరికి న్యాయం చేశారని ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూర్చార ని, అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేశారని చెప్పారు. మరల వైసిపి అధికారంలోకి వస్తే మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు అమలులోకి వస్తాయని కాబట్టి ప్రతి ఒక్కరు తమకు అండగా నిలవాలని కోరారు ఇందుకు స్పందించిన ఉపాధి కూలీలు ధర్మశ్రీ కి సంఘీభావం తెలుపుతూ తప్పకుండా మీ గెలుపుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో ఎమ్మెల్యే కుమార్తె సౌమ్య కూడా పాల్గొని కూలీలతో ముచ్చటించి మరోసారి తన తండ్రికి అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

రెండవరోజు రెండు నామినేషన్లు

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర శాశనసభకు, పార్లమెంట్ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులకు గురువారం ప్రారంభమైన నామినేషన్ దాఖలు కార్యక్రమం లో భాగం గా రెండవ రోజు శుక్రవారం స్థానిక ఆర్ డి ఓ కార్యాలయం లో రెండు నామినేషన్ పత్రాలు దాఖలు అయ్యాయి. స్వంతంత్ర అభ్యర్థు లు గా పోటీ చేస్తున్న మధురవాడకు చెందిన నాగోతు నాగమణి,పద్మనాభం కు చెందిన భుగత రాముతమ మద్ధతుదారులతో నామినేషన్ పత్రాలను ఆర్ డి ఓ భాస్కర రెడ్డి కి అందజేశారు. నామినేషన్ పత్రాలు దాఖలు చేసేందుకు ఈ నెల 25 వ తేదీ తుది గడువు.

కంట్రోల్ రూమ్ ను సందర్శించిన పార్లమెంటరీ వ్యయ పరిశీలకులు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికలు అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల కమాండ్ కంట్రోల్ రూమ్ ను అరకు పార్లమెంటరీ నియోజకవర్గ వ్యయ పరిశీలకులుగా గుర్ కరణ్ సింగ్ శు క్రవారం సందర్శించారు. జిల్లాకు విచ్చేసిన వ్యయ పరిశీలకులు కమాండ్ కంట్రోల్ రూమ్ లో ఎన్నికల ప్రవర్తన నియమావళి విభాగం, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్, సోషల్ మీడియా విభాగం, వ్యయ విభాగం, పిర్యాదులు విభాగం, చెక్ పోస్టుల పర్యవేక్షణ నియంత్రణ విభాగం, జియో టాగింగ్ వాహనాల పర్యవేక్షణ విభాగం తదితర విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

జాయింట్ కలెక్టర్ మరియు అరకు పార్లమెంటరీ నియోజకవర్గ సహాయ రిటర్నింగ్ అధికారి ఎస్ ఎస్ శోబిక కమాండ్ కంట్రోల్ రూమ్ పనితీరును వివరించారు.

జిల్లా కలెక్టర్ చాంబార్ లో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి, అరకు పార్లమెంటరీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి నిశాంత్ కుమార్ ను కలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి కేశవ నాయుడు, ఎంసీసీ నోడల్ అధికారి ఎం డి గయాజుద్దీన్, సోషల్ మీడియా నోడల్ అధికారి యు సాయి కుమార్, ఎంసిఎంసి నోడల్ అధికారి లోచర్ల రమేష్, సహాయ వ్యయ పరిశీలకులు ఆర్ వి రమణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ గౌతులచ్చన్నకు నివాళులు అర్పించిన కొణతాల

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్వాతంత్ర సమరయోధుడు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఉద్యమాలు చేసిన ప్రజాఉద్యమాల సారధి సర్దార్ గౌతు లచ్చన్న చేసిన పోరాటాలు నేటితరం యువత గుర్తు చేసుకోవాలని మాజీ మంత్రి, కూటమి అనకాపల్లి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణ అన్నారు. శుక్రవారం గౌతు లచ్చన్న 16 వ వర్ధంతి సందర్భంగా జనసేన కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి రామకృష్ణ నివాళులర్పించారు. గౌతు లచ్చన్నకు నివాళులు అర్పించిన వారిలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, అనకాపల్లి ఉమ్మడి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు, లోక్సత్తా నేత భీశెట్టి బాబ్జి, సీఎం రిత్విక్, సబ్బవరపు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిమాపక శాఖ వారోత్సవాలు సందర్భంగా అపోలో హాస్పిటల్ సిబ్బందికి అవగాహనా సదస్సు

ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): అగ్నిమాపక శాఖ వారోత్సవాలు సందర్భంగా తేదీ. ఏప్రిల్ 14వ తారీకు నుంచి 20వ తారీకు వరకు జరుగుతున్న వారోత్సవాల్లో భాగంగా తేదీ 19/4/ 2024 అనగా విశాఖపట్నం అపోలో హాస్పిటల్ ఆరిలోవ లో మరియు కేర్ హాస్పిటల్ ల లో షార్ట్ సర్క్యూట్ అయి ప్రమాదం సంభవించినప్పుడు మరియు స్మోక్ ఉన్నప్పుడు ఏ విధంగా ప్రాణాలను కాపాడుకోవాలి మిగతవారిని ఎలా కాపాడాలి అలాగే అసలు అగ్నిప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు వివరించి విద్యుత్ సంబంధిత అగ్నిప్రమాదాలుపై, search and rescue operations ఎలా చేయాలో ,మరియు ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు పై హాస్పిటల్ లో ఉన్న స్టాఫ్ అందరికీ అవగాహన కార్యక్రమం నిర్వహించి ప్రమాద సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించి MOCK DRILL నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో విశాఖపట్నం సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి పి. సింహాచలం ఆధ్వర్యంలో హాస్పిటల్ సిబ్బందికి అవగాహన కల్పించారు.

కాంగ్రెస్ అభ్యర్థి హాసిని వర్మ కు 'బి' ఫారం

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి నియోజక వర్గం శాశన సభ కు పోటీ చేసే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అడ్డాల వెంకట వర్మ రాజు(హాసిని వర్మ)కు పార్టీ అధిష్టానం 'బి' ఫారం అందజేసింది. ఏ సందర్భం గా స్థానికం గా శుక్రవారం విడుదల చేసిన పత్రిక ప్రకటన లో వర్మ రాజు పేర్కొంటూ కర్నూలు జిల్లా ఆలూరు పర్యటన లో ఉన్న ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైషర్మిల తనకు పోటీ చేసేందుకు వీలుగా 'బి' ఫారం అందజేశారన్నారు.ఈ సందర్భం గా ఆయన పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే కు,రాహుల్ గాంధీకి పీసీసీ అధ్యక్షురాలు షర్మిలరెడ్డి కి కృతజ్ఞతల ను తెలియజేసారు. అలాగే ఈ నెల 22 వ తేదీన తాను భీమిలి ఆర్ డి ఓ కార్యాలయం లో నామినేషన్ దాఖలు చేయనున్నానని కావున నియోజక వర్గ స్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సానుభూతిపరులు అందరూ నామినేషన్ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

భీమిలి లో వైసీపీ ప్రచార జోరు

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి జోన్ 3 వ డివిజన్ పరిధి పలు ప్రాంతాలలో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శుక్రవారం ప్రచారం నిర్వహించింది.30 వ రోజు చేపట్టిన ప్రచారకార్యక్రమం లో పాల్గొన్న స్థానిక ఎంఎల్ఏ, వైసీపీ నియోజక వర్గ అభ్యర్థి అవంతి శ్రీనివాసరావు భరత్ కొట్టు కూడలి, రొట్లు వీధి, గెడ్డ వీధి తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భం గా ఆయన ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. తాను రెండు సార్లు భీమిలి నుండి పోటీ చేసి గెలిచానని ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ప్రజలు ఫాన్ గుర్తు పై ఓటు వేసి తనను విశాఖ ఎంపి అభ్యర్థిని బొత్స ఝాన్సీ ని గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమం లో 3 వ డివిజన్ అధ్యక్షులు అల్లివిల్లి నర్సింగరావు, మైలపల్లి షణ్ముఖ రావు, మైలపల్లి భారతి మైలపల్లి లక్ష్మణరావు, రాంభుక్త ప్రభాకర నాయుడు, ఎర్నింటి అచ్చిబాబు, ప్రగడ చంటి, పాసి స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

వీటిని ఇంట్లో పెట్టుకుంటే దుష్టశక్తులు రావు

మన ఇంట్లో ఆనందం మరియు శాంతితో మా అదృష్టాన్ని కాపాడుకోవడానికి మేము అనేక ఫెంగ్ షుయ్ వస్తువులను ఇంటికి తీసుకువస్తాము. విండ్ చైమ్ పీటిలో ఒకటి, ఇది మీరు ఖచ్చితంగా ఎవరి ఇంట్లోనైనా కనుగొంటారు. ఇది ప్రతికూల శక్తిని తరిమివేసి ఇంట్లో సానుకూలతను తెస్తుందని నమ్ముతారు. ఫెంగ్ షుయ్ మరియు వాస్తు రెండింటిలోనూ విండ్ చైమ్‌లు చాలా ప్రత్యేకంగా పరిగణించబడతాయి. విండ్ చైమ్స్ సానుకూల శక్తిని కలిగి ఉంటాయి, ఇది కుటుంబం లో అదృష్టం మరియు పురోగతిని తెస్తుంది. విండ్ చైమ్‌ని ఇంట్లో లేదా షాప్-ఆఫీస్‌లో ఏర్పాటు చేసినా, దానికి సంబంధించిన కొన్ని ప్రత్యేక విషయాలపై శ్రద్ధ వహిస్తే, దాని నుండి అనేక శుభ ఫలితాలను పొందవచ్చు. విండ్ చైమ్ మరియు దిశ విండ్ చైమ్‌లు సాధారణంగా కలవ, ఇనుము మరియు వివిధ లోహాలతో తయారు చేయబడతాయి, అయితే ఏ మెటల్ విండ్ చైమ్ మీకు సరైనది అనేది మీరు దానిని ఎక్కడ మరియు ఎలా వేలాడదీయాలను కుంటున్నారనే దానిపై ఆధారపడి ఉంటుంది. లోహంతో తయారు చేయబడిన విండ్ చైమ్‌లు ఇంటికి పశ్చిమ మరియు ఉత్తర దిశలో వేలాడదీయడానికి సరైనవి అయితే కలప మరియు బంక

మట్టితో చేసిన విండ్ చైమ్‌లు తూర్పు మరియు దక్షిణ దిశలకు ఉత్తమమైనవి. విండ్ చిమ్ పరిమాణం మరియు స్థానం మీరు ఇంటి లోపల వేలాడదీయడానికి విండ్ చైమ్‌లను తీసుకున్నట్లయితే, అది చాలా పెద్దదిగా ఉండకూడదని గుర్తుంచుకోండి, అయితే చిన్న గాలి చైమ్‌లు ఇంటి వెలుపల వేలాడదీయడానికి లేదా చాలా పెద్ద గదిలో వేలాడదీయడానికి తగినవి కావు. విండ్ చైమ్‌ని వేలాడదీయడానికి ప్రత్యేక మార్గం మీ ఇల్లు లేదా కార్యాలయంలో ఒకే లైన్‌లో మూడు తలుపులు ఉంటే, మీరు మధ్యలో 5 రాడ్‌లతో కూడిన విండ్‌చైమ్‌ను వేలాడదీయాలి. ఇది వ్యాధి లేదా ఎలాంటి విపత్తుల నుండి రక్షిస్తుంది. గాలి గంట ధ్వని విండ్ చైమ్ యొక్క అదృష్టం దాని మెటల్ మరియు దాని ధ్వనిపై ఆధారపడి ఉంటుంది. ఈ రోజుల్లో డిజైనర్‌లు మరియు లోహాలతో కూడిన అనేక కొత్త రకాల విండ్ చైమ్‌లు వాడుకలోకి వచ్చాయి. చాలా అందంగా కనిబడుతాయి. మధురమైన స్వరం విండ్ చైమ్ మీకు అదృష్టాన్ని మరియు పురోగతిని తీసుకురావాలని మీరు కోరుకుంటే, ముఖ్యంగా విండ్ చైమ్ తీపి ధ్వని చేయాలని గుర్తుంచుకోండి. శబ్దం లేని లేదా వికారమైన శబ్దంతో గాలి చైమ్ వల్ల ఉపయోగం లేదు. విండ్ చైమ్‌లోని రాడ్‌ల సంఖ్య విండ్ చైమ్‌లు అనేక రాడ్‌లతో వస్తాయి. వేర్వేరు పని కోసం వేర్వేరు సంఖ్యలో రాడ్‌లతో కూడిన గాలి చైమ్‌లు ముఖ్యమైనవిగా పరిగణించబడతాయి. ఒకరి కోరిక ప్రకారం విండ్ చైమ్ యొక్క రాడ్ల సంఖ్యను ఎంచుకోవాలి. అదృష్టం కోసం ఎన్ని రాడ్లు ఎంచుకోవాలి ఫెంగ్ షుయ్ ప్రకారం, హౌస్-షాప్ యొక్క దురదృష్టాన్ని అంతం చేయడానికి మరియు అక్కడ అదృష్టాన్ని పెంచడానికి 7 లేదా 8 రాడ్లతో కూడిన విండ్ చైమ్ తీసుకోవడం ఉత్తమంగా పరిగణించ బడుతుంది. పడకగదిలో 9 రాడ్ విండ్ చైమ్ ఇంట్లో నివసించే వ్యక్తులు లేదా దంపతుల మధ్య ప్రేమ మరియు సాన్నిహిత్యాన్ని పెంచడానికి పడకగది కిటికి దగ్గర 9-రాడ్ విండ్ చైమ్‌ను ఉంచడం ఉత్తమమైనదిగా పరిగణిం చబడుతుంది. వ్యాధులను నివారిం చడానికి ఎన్ని రాడ్లు ఎంచుకోవాలి ఇంట్లో దీర్ఘకాలంగా ఉన్న వ్యాధులను తొలగించడానికి లేదా కొత్త వ్యాధులను నివారించడానికి హౌస్-షాప్‌లో 5-రాడ్ విండ్‌చైమ్‌ను అమర్చడం ఉత్తమం. తగాదాలను నివారించడానికి, ఇల్లు లేదా దుకాణంలో శాంతిని నెలకొల్పడానికి మరియు సంఘర్షణను నివారించ డానికి 2 లేదా 3 రాడ్‌లతో కూడిన విండ్ చైమ్‌లు ఉత్తమంగా పరిగణిం చబడతాయి.

వాస్తు ప్రకారం ఇంట్లో అద్దం ఏ దిక్కున పెట్టాలి?

అద్దాలు ముఖాన్ని చూడటానికే కాకుండా ఇంటిని అలంకరించు కోవడానికి కూడా ఉపయోగపడతాయి. అలాగే వాస్తు శాస్త్రంలో అద్దాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఇంట్లో ఉంచిన అద్దాలను సరైన దిశలో ఉం చాలి. ఎందుకంటే అద్దాలు సానుకూల లేదా ప్రతికూల శక్తికి మూలం కావచ్చు. అందువల్ల అద్దాలు ఒకరి ఇంటి పర్యా వరణంపై గొప్ప ప్రభావాన్ని చూప తాయి. మీరు మీ ఇంటిలో చాలా సమస్యలను ఎదుర్కొంటుంటే, మీ ఇంటిలోని గ్లాస్ యొక్క ధోరణి ఒక ప్రధాన కారణం కావచ్చు. అద్దాన్ని ఎల్లప్పుడూ ఇంటికి దక్షిణం మరియు పడమర దిశలో ఉంచండి. మీ ఇంట్లో ఈ దిశలలో గాజు ఉంటే, వెంటనే దాన్ని తీసివేయండి. ఎందుకంటే ఈ దిక్కుల్లో అద్దం పెడితే ఆ ఇంట్లో కుటుంబ సమస్యలు ఎక్కువగా ఉంటాయి. ఇంటి సభ్యుల మధ్య విభే ధాలు పెరిగి రోజురోజుకు ఇంట్లో గొడ వలు జరుగుతున్నాయి. వగిరిన గాజును ఉంచవద్దు వాస్తు శాస్త్ర ప్రకారం పగిలిన గాజులు ఇంట్లో ఎప్పుడూ ఉండకూడదు. మరియు పగిలిన అద్దంలో ముఖం చూడకండి. పగిలిన అద్దాన్ని ఇంట్లో వాడితే ఆ ఇంట్లో నెగెటివ్ ఎనర్జీ నిండి పోయి ఆ ఇంట్లో ఉన్నవారు దేనిలోనైనా అభివృద్ధికి నోచుకోకుండా ఆర్థికంలు ఎదుర్కొంటారు. మనక అద్దంలో మీ ముఖాన్ని చూడకండి రియర్‌వ్యూ అద్దం ఎల్లప్పుడూ స్పష్టంగా ఉండాలి. మీ ఇంట్లోని వాష్ బేసిన్ దగ్గర గ్లాసుపై నీటి మరకలు పడితే, ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం మర్చిపోవద్దు. ముఖికి అద్దాలు ప్రతికూల శక్తిని ఆకర్షిస్తాయి కాబట్టి, ఆ శక్తి గాజు పలకలపై ప్రవహిస్తుంది. పడకగదిలో: మనలో కొందరు పడక గదిలో నేరుగా మంచం పక్కనే అద్దం ఉంచుతాము. ఈ తప్పును ఎప్పటికీ మర్చిపోవద్దు. ఇలా పెడితే అద్దం ఇలా పెడితే ఎలాంటి ఎఫెక్ట్ ఉంటాయో చూడొచ్చు. ఉదయాన్నే నిద్రలేచి పడకగదిలోని అద్దం చూసుకుంటూ నిద్ర లేవగానే జీవితంలో ఎప్పుడూ మన చర్యలలో అవజయాలను ఎదుర్కొంటూనే ఉంటాం. మీరు మీ పడకగదిలోని అద్దం ఉంచి, మీరు రాత్రి పడుకునే ముందు అద్దం మీద స్క్రీన్ ఉంచవచ్చు. ఉదయం లేచి తలస్నానం చేసిన తర్వాత స్క్రీన్‌ని తీసివేయవచ్చు. స్నానాల గదిలో: మనలో చాలా మందికి ఇంట్లో బాత్రూంలో అద్దాలు ఉంటాయి. సాధారణంగా, వీలైనంత వరకు బాత్రూంలో అద్దాలకు దూరంగా ఉండటం మంచిది. ఇది ఖచ్చితంగా అవసరమైతే, స్నానం చేస్తున్నప్పుడు అద్దంలో బొలుగా ఉన్న వ్యక్తుల చిత్రం కనిపించకూడదు. మరియు దానిని ఉత్తరం వైపు గోడపై లేదా తూర్పు వైపు గోడపై ఉంచాలి. మరోవైపు దక్షిణం లేదా పడమర దిక్కున ఉన్న గోడలకు అద్దాలు ఉంటే ఇంట్లోని వారికి రోగాలు రావచ్చు.అంతేకాకుండా మనసులో భయం, గందరగోళం కూడా ఉంటాయి. స్థాయి ఫ్రెషోల్డ్: కొంతమంది ఇంటి తలుపు మీద అద్దం ఉంచుతారు. కొందరికి అదృష్టాన్ని తెచ్చిపెడుతుంది, మరికొందరికి ఈ రకమైన గాజులు సమస్యలను కలిగిస్తాయి. గుమ్మంలో అద్దం పెట్టడం వల్ల కొందరికి ధన సమస్యలు, కొందరికి కుటుంబంలో కలహాలు వస్తాయి. అలాంటి సమస్యలు తలెత్తితే, గుమ్మం పైన ఉన్న అద్దాన్ని తీసుకొని ఇంటి లోపల గోడకు వేలాడదీయండి. అదే సమయంలో ఇంట్లోకి ప్రవేశించే వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించిన వెంటనే అద్దం చూసేలా చూడాలి. హాలు అంటే అష్టలక్ష్మి, మహాలక్ష్మి కూడా ఉండే ప్రదేశం కాబట్టి అక్కడ అద్దం పెడితే ఇంట్లోకి అడుగుపెట్టిన వారి ఆలోచనలను అద్దం గ్రహిస్తుంది. మరియు అద్దం గుమ్మంపై ఉంచకూడదని పెద్దలు చెప్పారు, ఎందుకంటే అద్దం ఉండటం వల్ల ఆ ప్రదేశంలోని దైవక శక్తి తగ్గుతుంది.

వాస్ బేసిన్: చేతులు మరియు ముఖం కడుక్కోవడానికి బేసిన్ మీద ఒక గ్లాసు ఉంచవచ్చు. అలాగే, అద్దాన్ని ఇంట్లో మనే ఇతర ప్రదేశంలో అంటే హాలులో లేదా ఇతర ప్రదేశంలో ఉంచినట్లయితే, దానిని తూర్పు మరియు ఉత్తర దిశలో ఉంచకూడదు. ఉత్తర దిక్కు కుబేర దిక్కు. అద్దాన్ని ఈ దిశలో ఉంచినప్పుడు, అది సానుకూల శక్తితో డబ్బును ఆకర్షిస్తుంది. ఇది ఇంట్లో ఆనందం మరియు శ్రేయస్సును తెస్తుందని కూడా నమ్ముతారు. మీ ఇంట్లో నిత్యం కష్టాలు, నమస్యలు ఎదురవు తున్నట్లయితే, మీ ఇంటి అద్దం తప్పుగా ఉన్నట్లయితే, దానిని తీసుకుని సరైన స్థలంలో పెడితే, త్వరలో మీ జీవితంలో మంచి మార్పు వస్తుంది. శాస్త్రాలపై విశ్వాసం ఉన్నవారు దీన్ని నరిదిద్దుకుని జీవితంలో ముందుకు సాగుతారు.

వర్షాకాలంలో ఆరోగ్యంగా ఉండాలంటే తప్పక తినాల్సిన ఆహారాలు!



1. సూప్ అనారోగ్యకరమైన రోడ్‌సైడ్ చాట్‌లను తినడానికి బదులుగా, మీకు ఆకలిగా ఉంటే పైపెంగ్ హాట్ సూప్‌ని ప్రయత్నించండి. పోషకాలతో కూడిన సూప్‌లు సులభంగా జీర్ణమవుతాయి మరియు మీ కడుపుని సంతోషంగా ఉంచుతాయి. నల్ల మిరియాలు, వెల్లుల్లి మరియు అల్లంతో చేసిన చికెన్ సూప్ లేదా వెజిటబుల్ కార్న్ సూప్ యొక్క గిన్నె మిమ్మల్ని రోజంతా హైడ్రేట్ గా ఉంచుతుంది.

2. జామున్, ప్లం - జామున్ మరియు ప్లం వంటి పండ్లు వర్షాకాలంలో మీ రొజువారీ ఆహారంలో భాగం కావాలి. జామున్ తీపి కానీ కొద్దిగా ఆమ్ల రుచిని కలిగి ఉంటుంది. జామున్ నుండి తయారైన రసంలో బయోయాక్టివ్ ఫైటోకెమికల్స్ కూడా ఉంటాయి. ఇది కాలేయ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇవి విటమిన్ల మరియు ఖనిజాలతో నిండి ఉన్నాయి.

3. మొలకలు - మొలకలు అన్ని సీజన్లలో ముఖ్యంగా వర్షాకాలంలో మీ ఆరోగ్యానికి మంచివి. ప్రోటీన్లు అధికంగా ఉండే మొలకలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అవి మీ రోగనిరోధక శక్తిని పెంచుతాయి. తద్వారా మీ శరీరం సూక్ష్మక్రిములతో పోరాడటానికి సహాయపడుతుంది.

4. తేనెతో కూడిన హెర్బల్ టీ - తులసి టీ మరియు అల్లం టీ వంటి హెర్బల్ టీలు వర్షాకాలంలో మీకు మంచి స్నేహితులు. హెర్బల్ టీ తాగడం వల్ల జలుబు మరియు ఫ్లూ నుండి మిమ్మల్ని సురక్షితంగా ఉంచుతుంది మరియు మీ రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇందులో కొన్ని చుక్కల తేనె కలిపి తాగడం మరింత మంచిది. ఇవి యాంటీ బాక్టీరియల్ లక్షణాలకు ప్రసిద్ధి చెందాయి. చక్కెరకు బదులుగా తేనెను ఉపయోగించవచ్చు.

5. పసుపు పాలు - ఒక సాధారణ వంట పదార్థం పసుపు. ఇది ఒక అద్భుత మూలిక, ఇది ప్రతి సీజన్‌లో ఏ రూపంలో తీసుకుంటే అనేక ప్రయోజనాలను కలిగి ఉంటుంది. యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉన్న పసుపు మీ రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది మరియు ఇన్ఫెక్షన్ల వ్యాప్తిని నివారిస్తుంది. వర్షాకాలంలో ఫిట్‌గా ఉండాలంటే రాత్రిపూట గోరువెచ్చని పసుపు పాలు తాగడం మంచిది.

6. ప్రొబయోటిక్స్ ప్రొబయోటిక్స్ ప్రేగులలో నివసిస్తాయి. అవి వ్యాధిని కలిగించే సూక్ష్మజీవులతో పోరాడటానికి మరియు మన శరీరంలో చెడు బ్యాక్టీరియా వృద్ధి చెందకుండా నిరోధించడంలో సహాయ పడతాయి. పెరుగు, మజ్జిగ, పచ్చళ్లు, కూరగాయలు తీసు కుండే మనకు లభిస్తుంది.

7. నిమ్మకాయ నిమ్మకాయ విటమిన్ సి కి మంచి మూలం. ఇది మన రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. వర్షాకాలం అంటే మనం రోగాల బారిన పడే సమయం. విటమిన్ సి ఇన్ఫెక్షన్లతో పోరాడుతుంది, జీర్ణక్రియను సులభతరం చేస్తుంది మరియు ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. బయోయాక్టివ్ సమ్మేళనాలు మరియు స్థేవనాయిద్ధతో నిండిన నిమ్మకాయ ఆరోగ్యాన్ని కాపాడుతుంది. నిమ్మరసం తీసుకోవడం లేదా మీ ఆహారం లేదా సలాడ్‌లపై కొంచెం పిండడం మీ పోషకాహారం మరియు రోగనిరోధక శక్తిని పెంచడానికి ఒక గొప్ప మార్గం.

8. డ్రై ఫ్రూట్స్ మరియు నట్స్ ఖర్జూరం, బాదం, వాల్‌నట్స్, జీడిపప్పు వంటివి ప్రతి సీజన్‌లోనూ తినడం మంచిది. ఈ గింజల్లో విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. రిబోఫ్లేవిన్ మరియు నియాసిన్ సమృద్ధిగా ఉన్న ఈ ఆహారాలు మీ రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి సహాయపడతాయి. ఈ సమయంలో కొన్ని పోషక విలువలున్న విత్తనాలు, డ్రై ఫ్రూట్స్ తీసుకోవడం మంచిది.

వర్షాకాలం కోసం ఆరోగ్యకరమైన జీవనశైలి చిట్కాలు - ఆరోగ్యకరమైన ఆహారంతో పాటు, ఈ క్రింది కొన్ని ఆరోగ్య చిట్కాలు అనేక వ్యాధుల బారిన పడే అవకాశాలను తగ్గించగలవు: మీ ఇల్లు మరియు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోండి. తినే ముందు మరియు తర్వాత చేతులు శుభ్రంగా కడుక్కోవాలి. మీరు బయటకు వెళ్లేటపుడు ఎల్లప్పుడూ హ్యాండ్ శానిటైజర్‌ని తీసుకెళ్లండి. కూరగాయలు మరియు పండ్లను పండడానికి లేదా పచ్చిగా తినడానికి ముందు ఎల్లప్పుడూ శుద్ధి చేసిన నీటితో కడగాలి. మీ పేగును జాగ్రత్తగా చూసుకోండి. వర్షాకాలం మీ జీర్ణవ్యవస్థపై ప్రభావం చూపుతుంది. తరచుగా గ్యాస్, కడుపు ఉబ్బరం మొదలైనవి అనుభవించవచ్చు. కొన్ని అంటువ్యాధులు మీ కాలేయాన్ని ప్రభావితం చేయవచ్చు. ఈ సీజన్‌లో మీరు వేయించిన ఆహారాలు మరియు భారీ కొవ్వు వంటకాలకు దూరంగా ఉండాలి. మీరు కడుపు ఇన్ఫెక్షన్‌ని అభివృద్ధి చేస్తే, వెంటనే మీ వైద్యుడిని సంప్రదించండి.

చెవి నొప్పి బాగా ఇబ్బంది పెట్టేస్తోందా? ఐతే వెల్లుల్లిని వాడండి. !

వెల్లుల్లి తింటే ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని మనందరికీ తెలిసిందే! అయితే చెవి ఇన్ఫెక్షన్ మరియు చెవినొప్పికి మీరు వెల్లుల్లిని ఇంటి నివారణగా ఉపయోగించవచ్చా? ఇది ఉపయోగకరంగా ఉంటుందా? అని మీరు ఎప్పుడైనా ఆలోచించారా?

మనం తరచుగా మన భారతీయ వంటలలో వెల్లుల్లిని కలుపుతాము. కొందరికి వెల్లుల్లి వాసన నచ్చదు. కానీ మనమందరం దాని ఆరోగ్య ప్రయోజనాలను పొందడానికి ఇష్టపడతాము. వెల్లుల్లి ఆహార రుచిని పెంచడమే కాకుండా రక్షణాయును తగ్గించడానికి మరియు అదే సమయంలో కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది.

అయితే చెవి ఇన్ఫెక్షన్లు మరియు చెవినొప్పి నుండి ఉపశమనం పొందడానికి మీరు ఇంటి నివారణలుగా వెల్లుల్లి మరియు వెల్లుల్లి చుక్కలను ఉపయోగించవచ్చు.

చెవి మరియు వెల్లుల్లి వెల్లుల్లి మనకు రోగనిరోధక శక్తిని పెంచడం, రక్తపోటును తగ్గించడం, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడం మరియు గుండె జబ్బుల ప్రమాదం వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. వెల్లుల్లికి యాంటీమైక్రోబయల్ గుణాలు ఉన్నా యని, ఇన్ఫెక్షన్లతో పోరాడుతుందని చెబుతున్నారు.

అలాగే వెల్లుల్లిలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ మరియు యాంటీ ఫంగల్ గుణాలు ఉన్నాయి. కొంతమంది వెల్లుల్లిని దాని ఆరోగ్య ప్రయోజనాల కోసం భాళీ కడుపుతో తింటారు. ఏది ఏమైనప్పటికీ, చెవి ఇన్ఫెక్షన్ల చికిత్సలో వెల్లుల్లి ప్రభావవంతంగా ఉంటుందని ఎటువంటి ఖచ్చితమైన ఆధారాలు లేవు.

నిజానికి, చెవిలో వెల్లుల్లి లవంగాలను ఉంచడం హానికరం మరియు మరింత నష్టం లేదా సంక్రమణకు దారితీస్తుంది. కానీ సాంప్రదాయకంగా, వెల్లుల్లి చెవి ఇన్ఫెక్షన్లలో సహా వివిధ ఆరోగ్య పరిస్థితులకు సహజ నివారణగా ఉపయోగించబడింది.

మధ్య చెవి ఇన్ఫెక్షన్‌తో బాధపడుతూ, చెవి నొప్పితో బాధపడుతున్న 103 మంది పిల్లలపై ఒక అధ్యయనం నిర్వహించబడింది. వెల్లుల్లి, ఆలివ్ ఆయిల్, కలేన్ద్యులా పువ్వులు మరియు హైపెరికమ్ పెర్ఫొరాటమ్ వంటి మూలికా పదార్థాలతో తయారు చేయబడిన సహజ ఔషధ ఇయర్ డ్రాప్స్ చెవి నొప్పిని నియంత్రించడంలో ఓవర్-ది-కౌంటర్ ఇయర్ డ్రాప్స్ వలె ప్రభావవంతంగా ఉన్నాయని పరిశోధకులు కనుగొన్నారు.

వెల్లుల్లి చుక్కల తయారీకి చిట్కాలు

చెవులను శుభ్రం చేయడానికి అముదం మరియు ఆవాల నూనె సహజమైన మార్గాలు అని కొందరు నమ్ముతారు. కానీ సమస్యలను నివారించడానికి చెవి ఇన్ఫెక్షన్ సరైన రోగ నిర్ధారణ మరియు చికిత్స కోసం వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం. అయితే, మీరు చెవి ఇన్ఫెక్షన్ లేదా చెవినొప్పి కోసం వెల్లుల్లి చుక్కలను ప్రయత్నించాలనుకుంటే, మీరు ఈ దశలను అనుసరించవచ్చు:

కొన్ని వెల్లుల్లి రెబ్బలను మార్టార్ చేసి, వాటిని వేడి ఆలివ్ నూనెలో కలపండి. ఈ మిశ్రమాన్ని అరగంట నానబెట్టి వడకట్టాలి. అప్పుడు, మీకు ఇబ్బంది కలిగించే కొన్ని చుక్కలను చెవిలో వేయండి. నొప్పి మరియు వాపు నుండి ఉపశమనం పొందడానికి రోజుకు రెండు మూడు సార్లు ఇలా చేయండి. వైద్య సలహాతో దీన్ని చేయడం ఉత్తమం.

పిల్లలకు ఇంటి నివారణలు

వెల్లుల్లిని సాధారణంగా మితంగా తీసు కుంటే పెద్దలకు సురక్షితమైనదిగా పరిగణిం చబడుతుంది. మీరు ఉదయాన్నే వెల్లుల్లి టీని కూడా తాగవచ్చు. ఇది మీ శరీరానికి అనేక విధాలుగా ప్రయోజనం చేకూరుస్తుంది. కానీ పిల్లలకు దాని భద్రత మరియు సమర్థత గురించి జాగ్రత్తగా ఉండండి.

ఎందుకంటే వెల్లుల్లి వల్ల కొంతమంది పిల్లల్లో అలర్జీ సమస్యలు తలెత్తుతాయి. అలాగే, పిల్లల చర్మం లేదా చెవులకు వెల్లుల్లిని పూయడం వల్ల చికాకు లేదా అలర్జీలు రావచ్చు. పిల్లలపై ఏదైనా సహజ నివారణలను ఉపయోగించే ముందు వైద్య నిపుణుడిని సంప్రదించడం చాలా ముఖ్యం.

చెవిలో వెల్లుల్లిని ఎవరు ఉపయోగించకూడదు? చెవి ఇన్ఫెక్షన్లు మరియు చెవినొప్పులకు వెల్లుల్లి చుక్కలు సహజ నివారణగా పనిచేస్తాయి. అయినప్పటికీ, సున్నితమైన చర్మం లేదా వెల్లుల్లికి అలెర్జీలు ఉన్న వ్యక్తులు వారి చెవుల్లో వెల్లుల్లి చుక్కలను ఉపయోగించకుండా ఉండాలి.

చెవినొప్పులు లేదా చెవి గొట్టాలు కుట్టిన వ్యక్తులు కూడా వెల్లుల్లి చుక్కలను ఉపయోగించకూడదు. ఎందుకంటే అవి చెవికి చికాకు లేదా హాని కలిగించవచ్చు. చెవి ఇన్ఫెక్షన్లకు ఇంటి నివారణగా వెల్లుల్లిని ఉపయోగించే ముందు వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం.

మామిడి పండ్లను ఇష్టంగా లాగించేస్తున్నారా?

మామిడి పండును ఇష్టపడని వారు ఉండరు. వేసవి కాలం వచ్చిందంటే చాలు.. మామిడి పండ్లదే రాజ్యం. అందుకే మామిడిని పండ్లలో రారాజు అని అంటారు. సీజన్ వచ్చిందంటే చాలు.. ఎప్పుడెప్పుడు తిందామా అని ఎదురు చూస్తారు. మామిడి షేక్, డెజర్ట్‌లు, స్మూతీస్ వంటి వివిధ రకాలుగా తీసుకుంటారు. దేశంలో వివిధ ప్రాంతాలలో పండే ప్రతి మామిడి దాని స్వంత ప్రత్యేక రుచిని కలిగి ఉంటుంది. అవి రుచికరమైనవి మాత్రమే కాదు.. ఆరోగ్యకరమైనవి కూడా. మామిడి పండ్లలో యాంటీఆక్సిడెంట్లు, ముఖ్యమైన విటమిన్లు, ఖనిజ పోషకాలు ఉంటాయి. ఇవి శరీరాన్ని హైడ్రేట్ చేస్తాయి. ఆరోగ్యాన్ని కాపాడుతాయి. అయితే, ఈ పండ్లు ఎంత మేలు చేస్తయో.. దుష్ప్రభావాలను కూడా కలిగిస్తాయి. ముఖ్యంగా మామిడి పండ్లు తినేవారు చేయకూడని 4 సాధారణ తప్పులు ఉన్నాయి.

జ్యూస్‌లు, షేక్‌లు తగ్గించాలి.. మామిడి పండును నేరుగా తీసుకోవడం వల్లే ప్రయోజనం ఎక్కువగా ఉంటుంది. జ్యూస్‌లు, షేక్‌ల వల్ల శరీరంలో షుగర్ లెవల్స్ పెరిగే అవకాశం ఉంది. ఎందుకంటే.. జ్యూస్‌లు, షేక్‌లలో షుగర్, పాలు వంటివాటిని కలుపుతారు. ఇవి శరీరంలో ఇన్సులిన్ స్థాయిలను పెంచుతాయి.

ఉదయాన్నే తినొద్దు.. మామిడి పండ్లను ఉదయాన్నే భాళీ కడుపుతో తినొద్దు. ఇలా తినడం వల్ల రోజంతా ఆకలి వేయదు. తద్వారా ఇబ్బంది ఎదుర్కోవాల్సి వస్తుంది.

నట్స్‌తో కలిపి తినాలి.. చాలా మంది మామిడి కాయను నేరుగా లాగించేస్తారు. దీనికి బదులుగా నట్స్‌తో కలిపి తినడం వలన మేలు జరుగుతుంది. మధ్యాహ్నం గానీ, సాయంత్రం గానీ స్నాక్స్ మాదిరిగా తీసుకుంటే ఆరోగ్య ప్రయోజనాలు అందుతాయి. రక్తంలో షుగర్ లెవల్స్ కూడా కంట్రోల్‌లో ఉంటాయి.

పరిమితంగా తినాలి.. కొందరు మామిడి పండ్లు ఇష్టంగా తింటారు. ఆ ఇష్టం కొద్ది అధికంగా లాగించేస్తారు. కానీ, మామిడి పండ్లను ఒక రోజులో 100 గ్రాముల కంటే ఎక్కువ తినకూడదు. ఎక్కువగా తినడం వలన శరీరంలో గ్లైసెమిక్ ఇండెక్స్ పెరుగుతుంది. ఇన్సులిన్ స్థాయిల హెచ్చుతగ్గులకు కారణం అవుతుంది. అల్లర్జీలు, విరేచనాలు అయ్యే అవకాశం కూడా ఉంది.

ప్రేమా... నువ్వెక్కడ? షూటింగ్ పూర్తి

● పూర్తి సందేశాత్మకంగా సినిధం ● విశాఖ పలసర లోకేషన్లలో చిత్రీకరణ ● వివరాలు వెల్లడించిన దర్శకుడు చంద్ర శేఖర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పూర్తి సందేశాత్మకంగా రూపు దిద్దుకున్న మిని మూవీ ' ప్రేమా.. నువ్వెక్కడ?!.. షూటింగ్ పూర్తి చేసుకుంది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుపుకుని విడుదలకు సిద్ధం అయిన ప్రేమా... నువ్వెక్కడ?!.. మినీ మూవీ పూర్తిగా విశాఖ కళాకారులతో నిర్మించిన చిత్రం రూపొందినట్లు వీరు తెలిపారు.

శ్రీ ఆశపు వేణుగోపాల రావు - పుణ్యవతి దంపతుల ఆశీస్సులతో జి ఎస్ ఎస్ రెడ్డి సమర్పణలో డి ఎస్ రాజు ప్రొడక్షన్ లో గొ శే బాబు నిర్మాతగా వ్యవహరించిన ప్రేమా... నువ్వెక్కడ ? మినీ మూవీలో చలసాని కృష్ణ ప్రసాద్, కొరుకొండ రంగారావు, ఎం. సునీత, కుమారి కె. జోషిత, మాస్టర్ విన్నకోట హర్ష, బందారు రాము, రాజీవ్ లు ప్రధాన పాత్రల్లో నటించారు. మేకప్: భరణిధర్, ప్రొడక్షన్ మేనేజర్: బందారు రాము, ఆపరేటివ్ కెమెరా: మహ్మద్ షరీఫ్, సహాయ దర్శకురాలు డి. హేమ, ఎడిటింగ్ - డిటిపి - సంగీతం- గీతా ప్రసాద్ అందించారు. అయిదు ప్రధాన పాత్రల చుట్టూ నడిచిన ప్రేమా... నువ్వెక్కడ? మినీ మూవీ సమాజంలో జరుగుతున్న కొన్ని యదార్థ సంఘటనల నేపథ్యంలో రూపొందిన కరుణ, ఆర్తతల మేళవింపుతో రూపొందిందన్నారు.

బాదంగీర్ సాయి - కుటుంబ సభ్యులు, పాలమర శెట్టి రతన్ రాజు (ఆర్ ఆర్ టీమ్), ఎన్ నాగేశ్వర రావు (ఎన్.ఎన్.ఆర్) సీతమ్మధార నార్త్ ఎక్సటెన్షన్ హిల్ వ్యూ పార్క్ అధ్యక్ష కార్యదర్శి కార్యవర్గం, ఎన్. మణి కుమారి భగవతి రావు, వి. జగన్నాథం (తిరుమతి), ఎక్స్ - ఎం ఎల్ ఎ బగిడి గోపాల్ ల గౌరవ సహకారం అందించిన ప్రేమా... నువ్వెక్కడ?!.. సమాజాన్ని మేల్కొలిపే విధంగా పూర్తి స్థాయి సందేశ భరితంగా రూపొందినట్లు తెలిపారు. డి ఎన్ రాజు ప్రొడక్షన్స్ బ్యానర్ పై గొ శే బా నిర్మాణ సారథ్యంలో త్వరలో మరో కొత్త ప్రాజెక్టు కి రంగం సిద్ధం చేస్తున్నట్లుగా కథ - మాటలు - స్క్రీన్ ప్లే - దర్శకత్వం అందించిన అక్షర సారథి బి. ఎస్ చంద్ర శేఖర్ ఎం కామ్, ఏయు - డిటిఎ వివరించారు.

మెగా రక్తదాన శిబిరం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): స్థానిక సమత కళాశాల ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో విశాఖ బ్లడ్ బ్యాంక్ మరియు ఫస్ట్ బ్లడ్ బ్యాంక్ మెగా రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పదని, రక్తదానం చేయడం వల్ల ఒక నిండు ప్రాణాన్ని కాపాడవచ్చు అని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి కళాశాల డీన్ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.విజయ రవీంద్ర తెలియజేశారు. అనంతరం కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి. శ్రీనివాసరావు రక్తదానం యొక్క ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. సుమారుగా 100 మంది విద్యార్థులు రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎన్.ఎస్.ఎస్ పిఓలు డాక్టర్ బి.రాజేష్ కుమార్, జి.రామకృష్ణ మరియు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ మిత్రా కే సిజిఎఫ్ వితరణ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక వాసవి క్లబ్ మిత్రా కేసీజిఎఫ్ అనకాపల్లిలో ప్రసిద్ధి చెందిన తాకాశ పీఠి శ్రీ నూకాంబికా అమ్మవారి దేవాలయంవద్ద బాటసారుల దాహం తీర్చేందుకు క్లబ్ నెంబర్ల ఆర్థిక సహాయంతోహాట్ అండ్ కూల్ వాటర్ మిషన్ శుక్రవారం ఆలయ కమిటీకి బహూకరించారు. బందారు నరేష్ 2023 (ప్రెసిడెంట్),అమర వెంకటరమణ (సెక్రటరీ) నరేష్ కుమార్ (ట్రెజర్) , పరహాలరావు గవర్నర్ 2023 ఆధ్వర్యంలో క్లబ్ జరిగిన ఈ కార్యక్రమానికి ప్రెసిడెంట్ వేణు,మూర్తి, ఫణి,నగేష్, శ్రీను,నారాయణ ,రీజియన్ చైర్ పర్సన్ కడిమిశెట్టి రాము మొదలగు వారు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా దేవాలయం కమిటీ మెంబెర్స్ క్లబ్ పాలక వర్గానికి ధన్యవాదాలు క్లబ్ తెలిపారు.

కమాండ్ కంట్రోల్ రూమ్‌ను సందర్శించిన ఎన్నికల పరిశీలకులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు ఎన్.సంజయ్ గాంధీ, ఆశిష్ కుమార్ పాండే గురువారం కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించారు. మొదట జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టిని కలసి తరువాత కమాండ్ కంట్రోల్ రూమ్ ను సందర్శించారు. ఉదయం 10 గం.లకు వ్యయ పరిశీలకులు సంజయ్ గాంధీ తరువాత 11 గం.లకు అనకాపల్లి, మాడుగుల, చోడవరం నియోజకవర్గాల వ్యయ పరిశీలకులు ఆశిష్ కుమార్ పాండ్య కమాండ్ కంట్రోల్ రూమ్ ను సందర్శించారు.

కమాండ్ కంట్రోల్ రూమ్ ఇన్చార్జి, మత్స్యశాఖ ఎ.డి. పి.ప్రసాద్, వారికి వివరిస్తూ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని అందరికీ తెలియజేయడం, ఎన్నికలలో నిబంధనలను అతిక్రమించిన వారిపై తగిన చర్యలు తీసుకోవడం కొరకు ఈ కమాండ్ కంట్రోల్ రూమ్ పని చేస్తుందని దీనిలో కాల్ సెంటర్, కమ్యూనికేషన్ కంట్రోల్ రూమ్, ఎక్స్ సెన్షిచర్ మోనటరింగ్, మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్, వాహనాల పర్యవేక్షణ (జిపియస్ ట్రాకింగ్), వెబ్

కాస్టింగ్ మీడియా మోనటరింగ్, సోషల్ మీడియా మోనటరింగ్, కంప్లైంట్స్ మోనటరింగ్, విభాగాలుంటాయని చెప్పారు. జిల్లాలో జరిగే ఎన్నికల ప్రక్రియ మొత్తం ఇక్కడి నుండే గమనించవచ్చున్నారు. ఈ విభాగాలన్నింటికి జిల్లా అధికారులు నేతృత్వం వహిస్తున్నట్లు చెప్పారు. వివిధ శాఖలలో వున్న నిపుణులైన సిబ్బందిని ఎంపికచేసి నియమించడం జరిగిందన్నారు.

కమాండ్ కంట్రోల్ కేంద్రం ఇన్ ఛార్జి పి.ప్రసాద్ కంట్రోల్ సెంటర్ గూర్చి వివరిస్తూ గ్రీవెన్స్ కాల్ సెంటర్ లో టోల్ ఫ్రీ నం . 1950, ల్యాండ్ లైన్ నం.08924 226599 నంబరుకు వచ్చిన ఫిర్యాదులను జరుగుతుందన్నారు. కమ్యూనికేషన్ కంట్రోల్ రూమ్, మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ విభాగం వీడియో వీవింగ్ టీమ్ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల కోడ్ ను గమనించి చర్యలకు సిఫార్సుచేస్తారని వివరించారు. జి.పి.ఎస్. ట్రేసింగ్ ద్వారా వాహనాల గమనాన్ని పరిశీలించడం జరుగుతుందన్నారు. ఎంసిసి నోడల్ అధికారి జి.వి.లక్ష్మి మీడియా మోనటరింగ్ సెంటర్ లో పత్రికలు, టీవీ ఛానల్లలో వచ్చే వార్తలు, ప్రోగ్రెలింగులు, ఇతర సమాచారం ఈవిభాగంలో రికార్డు చేయడం జరుగుతుందన్నారు. కోఆపరేటివ్ ఆడిట్ అధికారి సుబ్రమణ్యం పార్టీలు, అభ్యర్థుల వ్యయాన్ని లెక్కించే విధానాన్ని తెలిపారు. పరిశీలకులు అడిగిన ప్రశ్నలకు సంబంధిత అధికారులు సమాధానాలివ్వగా పరిశీలకులు సంతృప్తి వ్యక్తం చేశారు.

జనసేన నాయకురాలు గొన్న రమాదేవి జన్మదిన వేడుకలు

చరవాడ, (విశాఖ సమాచారమ్): పెందుర్తి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకురాలు గొన్న రమాదేవి జన్మదిన వేడుకలు 85 వార్డు గొన్నవానిపాలెంలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గం నుండి జనసేన పార్టీ నాయకులు, జన సైనికులు ,వీర మహిళలు రమాదేవి అభిమానులు పండలాది మంది ఇంటి వద్దకు చేరుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. పెందుర్తి ఉమ్మడి పార్టీల అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని ఆమెతో కేక్ కటింగ్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసి, నియోజకవర్గంలో ఎక్కడ ఏ సమస్య ఉన్న ముందుగా స్పందించే రమాదేవి లాంటి మహిళలు జనసేన పార్టీకి బలమని అన్నారు. భవిష్యత్తులో రమాదేవి ఒక మంచి స్థాయిలో ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో 85 వ వార్డు అధ్యక్షుడు దుల్ల రామునాయుడు, జనసేన పార్టీ రూరల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇందల వెంకటరమణ, మోటూరి సన్యాసినాయుడు, కర్రంగి నరసింగరావు, నుందరపు శ్రీనివాసరావు, చుక్క వాగు గుమ్మాలశ్రీను,గొన్న బొర్రయ్య ఇల్లపు శ్రీను, గల్ల శ్రీను, పల్లి శ్రీను, బంతి కోళ్ల పద్మమడక గౌరీ, జయ, కళావతి, భారతి, సిరపలశెట్టి లక్ష్మి, దేవతి ,తన బుద్ధిరెడ్డిలక్ష్మి, దుల్ల రమణమ్మ ,మురళీదేవి రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ధరిత్రి దినోత్సవం జయప్రదం చేయండి

ఆదివారం మాధవధార లోని ఎపి పిసిబి కార్యాలయంలో డ్రాయింగ్ కాంపిటేషన్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ధరిత్రి దినోత్సవంను జయప్రదం చేయండి అని కాలుష్య నియంత్రణ మండలి సీనియర్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జ నాగిరెడ్డి కోరారు

.ఈ మేరకు శుక్రవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయంలో ఆయన గోడ పత్రికను విడుదల చేశారు. ధరిత్రి దినోత్సవం సందర్భంగా ఎకో వైజాగ్ లో భాగంగా ప్లాస్టిక్ పర్సెస్ ప్లాస్టిక్ అనే ఇతివృత్తంతో ఆదివారం ఉదయం 9 గంటలకు మాధవధార లోని కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయంలో చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఒకటవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదివే విద్యార్థులు అంతా పాల్గొనాలని కోరారు. డ్రాయింగ్ షీట్ పెన్సిల్ ఇస్తుంది అన్నారు. మిగతావన్ని విద్యార్థులు తీసుకుని రావాలని కోరారు. వేసవి వేడిని దృష్టి లోనికి తీసుకుని జాగ్రత్తలు తీసుకోవాలి అని కోరారు.

రీజనల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ముకుంద మాట్లాడుతూ 1970లో మొట్టమొదటి ధరిత్రి దినోత్సవం అన్ని వర్గాల నుండి లక్షల మందిని పర్యావరణ పరిరక్షణకు సమీకరించింది అని వివరించారు . అప్పటి నుండి, ఎర్త్ డే అనేది భూమిపై అతిపెద్ద ప్రజా కార్యక్రమంగా రూపుదిద్దుకుందన్నారు. మన గ్రహాన్ని రక్షించడానికి, ఉజ్వల భవిష్యత్తు కోసం కృషి చేయడానికి 192 దేశాలలో కోట్లాది మందిని ధరిత్రి దినోత్సవం స్పందింప చేస్తుందన్నారు.

విశ్వంలో ఒక్క భూగోళం మీద మాత్రమే జీవరాశి ఉందని శాస్త్రవేత్తలు తెలియజేస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో సమస్త జీవరాశిని కాపాడుకోవాల్సిన బాధ్యత మానవాళి మీదే ఉందన్నారు. అందుకే మనం ఎవరిని హితంగా జీవించాలని కోరారు. నిషేధించిన ఒక్కసారి వాడి పడిలేసే 16 రకాల ప్లాస్టిక్ లను వినియోగించరాదన్నారు.

కాలుష్య నియంత్రణ మండలి ఇంజనీర్లు వీరేంద్ర కుమార్, కరుణశ్రీ, గ్రీన్ కైమేట్ టీం ఎన్ జ ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం, వాలంటీర్ రవితేజ, ఏక్షన్ ఎయిడ్ ఫెలోషిప్ ప్రతినిధి కృష్ణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

అభిమానుల హారతుల మధ్య వెలగపూడి ప్రచారం!

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అభిమానుల హారతులు, పూల మాలాంకరణల మధ్య విశాఖ తూర్పు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వెలగపూడి రామకృష్ణ బాబు జీవీఎంసీ 192 వార్డు పెదజాలారిపేటలో విస్తృత ప్రచారం చేసారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు హోరై ఇంటికి ఇంటికి తిరిగి అధికారంలోకి వస్తే తాము ప్రవేశపెట్టనున్న పథకాలను, మ్యానిఫెస్టోను వివరించారు. జయహో బీసీ మరియు తమ అధినేత చంద్రబాబునాయుడు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. బీసీల రక్షణ కోసం తమ పార్టీ కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో వార్డులోని జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

ముంబై ముందు తలవంచిన పంజాబ్

ముల్లన్ పూర్ : ఐపీఎల్ 2024లో భాగంగా నేడు జరిగిన ఉత్కంఠ పోరులో ముంబై ఇండియన్స్ విజయం సాధించింది.

ముల్లన్‌పూర్ వేదికగా పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 9 పరుగుల తేడాతో గెలుపొందింది. 193 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పంజాబ్ కింగ్స్ జట్టు చివరి ఓవర్ వరకు పోరాడింది.

ఇక 19.1 ఓవర్లలో 183 పరుగులకు ఆలౌటైంది. ఇక ఈ విజయంతో పాయింట్ల పట్టికలో 9వ స్థానంలో ఉన్న ముంబై 7వ స్థానానికి చేరుకుంది.

అయితే, పంజాబ్ కింగ్స్ టాపార్డర్ పూర్తిగా విఫలమైనప్పటికీ మిడిలార్డర్ బ్యాటర్లు శశాంక్ సింగ్, అశుతోష్ శర్మ జట్టును ఆదుకునే ప్రయత్నం చేశారు.

అశుతోష్ శర్మ (61బీ 28 బంతుల్లో 2 ఫోర్లు, 7 సిక్సర్లు) మెరుపు ఇన్నింగ్స్ ఆడారు. శశాంక్ సింగ్ (41బీ 25 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సర్లు) రాణించారు. హర్‌ప్రీత్ బ్రార్ (21) పరువాలేదరనిపించాడు.

ఇక ముంబై బౌలర్లలో బుమ్రా, గెరాల్డ్ కోయెట్జీ చెరో మూడు వికెట్లు పడగొట్టగా శ్రేయాస్ గోపాల్, ఆకాశ్ మధ్వాల్, హార్దిక్ పాండ్యలు తలా ఓ వికెట్ దక్కించుకున్నారు.

టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లు నష్టానికి 192 పరుగులు చేసింది. ముంబై బ్యాటర్లలో సూర్యకుమార్ యాదవ్ (78బీ 53 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సర్లు) హాఫ్ సెంచరీ చేయగా..

తిలక్ వర్మ (34 నాటౌట్‌బీ 18 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్లు), రోహిత్ శర్మ (36బీ 25 బంతుల్లో 2ఫోర్లు, 3సిక్సర్లు) మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడారు.

పంజాబ్ కింగ్స్ బౌలర్లలో హర్షల్ పటేల్ మూడు వికెట్లు తీశాడు. సామ్ కరన్ రెండు వికెట్లు తీయగా కగిసో రబడా ఓ వికెట్ పడగొట్టాడు..

వైసీపీ అభ్యర్థి అంబటి మురళిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు ఈసీ ఆదేశం



పొన్నూరు వైసీపీ అభ్యర్థి అంబటి మురళిపై చర్యలు తీసుకోవాలంటూ జిల్లా కలెక్టర్ కు ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. వివరాల్లోకి వెళ్తే, పొన్నూరు మండలం ముసుకుదురులో అంబటి మురళి సీపీఐఎంఎల్ చెక్కులు పంపిణీ చేశారు. దీనిపై రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధానాధికారి ముఖేశ్ కుమార్ మీనాకు టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా విచారణ చేపట్టిన అధికారులు అంబటి మురళి కోడ్ ను ఉల్లంఘించినట్లు నిర్ధారించారు. ఈ నేపథ్యంలో అంబటి మురళిపై చర్యలకు ఎన్నికల సంఘం ఆదేశించింది.

గౌతు లచ్చన్న మార్గం అనుసరణీయం

విశాఖ దక్షిణ జనసేన అభ్యర్థి వంశీ కృష్ణ శ్రీనివాస్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): స్వాతంత్ర్య సమరయోధుడు, బడుగు బలహీన వర్గాల నాయకుడు సర్దార్ గౌతు లచ్చన్న వర్ధంతి బీసీ సంక్షే మ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.సర్దార్ గౌతు లచ్చన్న వర్ధంతి సందర్భంగా దక్షిణ నియోజకవర్గం కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ గ్రీన్ పార్క్ ఎదురుగా గల లచ్చన్న విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో బీసీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంశీ కృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ గౌతు లచ్చన్న మార్గం అందరికీ అనుసరణీయం అన్నారు. స్వాతంత్ర సమరయోధుడిగా, బలహీన వర్గాలు, రైతు, కార్మిక నాయకుడిగా అనేక ఉద్యమాలను సాగించారన్నారు. బీసీ నాయకుడు రాజు గౌడ్ మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతాలకై పోరాడి నిలిచిన మహా నాయకు డు లచ్చన్న అన్నారు.

స్థానిక సంస్థలను నాశనం చేసిన వైసీపీ నీ ఓడించండి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లాలో స్థానిక సంస్థలను జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత నిర్వీర్యం చేసి గాండీజ కలలు కన్న గ్రామ స్వరాజ్యానికి తూట్లు పొడిచారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు విమర్శించారు.మే 13న జరుగుతున్న ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థులను గెలిపించి జగన్ రెడ్డికి బుద్ధి చెప్పాలని అయిన అన్నారు ,73, 74 రాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక సంస్థల అభివృద్ధి నిమిత్తం కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే నిధులు అన్నింటిని జగన్ రెడ్డి తన స్వలాభం కోసం 13 వేల కోట్లు నిధులను లూటీ చేశారని వెంకటరావు మండిపడ్డారు. స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తూ గ్రామ ప్రథమ పౌరులైన సర్పంచులను ఉత్సవ విగ్రహాలుగా మార్చారని, పంచాయతీల్లో పనిచేస్తున్న పారిశుధ్ధి సిబ్బందికి వేతనాలు ఇచ్చే పరిస్థితి లేక సర్పంచి లే ఇంటింటికి తిరిగి చెత్త సేకరించే పరిస్థితులు గ్రామాల్లో ఉందని కేంద్రం నుంచి ఎప్పటికప్పుడు విడుదలైన ఆర్థిక సంఘం నిధుల్లో నగం భాగాన్ని ప్రభుత్వం విద్యుత్ బకాయిలకే చెల్లించడం ఆశ్చర్యంగా ఉందని, 14 15వ ఆర్థిక సంఘం నుండి మొదట విడతగా విడుదలైన 8,660.29 కోట్లను పంచాయతీరాజ్ ఖాతాలకు జమ చేయకుండా ప్రభుత్వం కాజేసిందని, 15వ ఆర్థిక సంవత్సరానికి రెండో విడతగా విడుదల చేసిన 948 కోట్లు కూడా దారి మళ్లించారని, మూడో విడత విడుదల చేసిన 2000 కోట్లు సొంత ప్రయోజనాల కోసం దారి మళ్లించారని, తాజాగా నాలుగో విడతగా విడుదల చేసిన 988 కోట్లు కలిపి పంచాయతీల నుండి 13 వేల కోట్లు నగదు జగన్ రెడ్డి ప్రభుత్వం కాజేసిందని వెంకటరావు అన్నారు. జగన్ కు అభివృద్ధి వికేంద్రీకరణ పై చిత్తశుద్ధి ఉంటే స్థానిక సంస్థల నుండి కాజేసిన 14,15వ సంఘం నిధులు 13 వేల కోట్లు పంచాయితీలకు జమ చేసిన తరువాతే ఓట్ల కోసం ప్రజల ముందుకు రావాలని, లేకపోతే ఓట్లు అడిగే అర్హత కూడా లేదని గ్రామీణ ప్రాంత ప్రజలు వైసీపీకి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని వచ్చేది అభివృద్ధి చేసేది చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఉన్న కూటమి ప్రభుత్వం మని వెంకటరావు ఆశాభావం వ్యక్తపరిచారు. సమావేశంలో తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి బొడ్డేడ మురళి, జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి విల్లూరి రమణబాబు తదితరులు పాల్గొన్నారు.

కొణతాలకు మద్దతుగా జబర్దస్త్ ఫేమ్ హైపర్ ఆది ప్రచారం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): కశింకోటలో గురువారం ఉదయం జబర్దస్త్ ఫేమ్ హైపర్ ఆది జనసేన విజయాన్ని ఆకాంక్షిస్తూ ప్రచారం నిర్వహించారు. ముందుగా కొంకోట మండల జనసేన కార్యాలయంలో హైపర్ ఆది కి కశింకోట జనసేన తెలుగుదేశం బిజెపి నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మెయిన్ రోడ్డు మీద అంజనేయ స్వామిని దర్శించుకుని కసింకోట మెయిన్ రోడ్ లో ఉన్న వ్యాపార సముదాయాలకు వెళ్లి వ్యాపారస్తులకు కొనుగోలుదారులకు జనసేన అభ్యర్థి కొణతాల రామకృష్ణ ఎన్నికల ప్రచార కరపత్రాన్ని అందజేసి ఈ ఎలక్షన్లో జనసేన గ్లాస్ గుర్తుపై ఓటు వేసి కొణతాల రామకృష్ణ నుఅత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కసింకోటలో గురువారం వారపు సంత జరుగుతుండడంతో ప్రజలు యువకులు అధిక సంఖ్యలో యువత జనసేన నాయకుడు హైపర్ ఆదితో సెల్ఫీలు దిగేందుకు ఎగబడ్డారు. కసింకోట మెయిన్ రోడ్డు గుండా సంతబయలు జంక్షన్ గుండా కాపు వీధి , గొల్లపేట , కస్సా వీధి , పూసర్ల వీధి , కుమ్మర వీధులలో డోర్ టు డోర్ ప్రచారాన్ని నిర్వహిస్తున్న సమయంలో దారి పొడవునా మహిళలు హారతులు ఇస్తూ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కశింకోట తెలుగుదేశం ,జనసేన మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పండుగ సందర్భంగా గుమ్మదేవత గుడికి దారి చేస్తున్న గ్రామస్తులు

అరకులోయ, (విశాఖ సమాచారమ్): అల్లూరి సీతారామరాజు జిల్లా అరకువేలి మండలం పెదలబుడు గ్రామపంచాయతీ కి చెందిన గరుడ గూడ గ్రామస్తులు ఇటుకల పండగ సందర్భంగా గుమ్మ దేవత గుడికి వెళ్లడానికి స్వచ్ఛందంగా కుటుంబాలు కలిసి ఒకరినొకరు సహాయం చేసుకుంటూ మెట్లు వేసుకున్నారు. ఇటుకల పండగ అనేది పెదలబుడు పంచాయతీలో చాలా ఒక ప్రత్యేకమైన పండుగ గుమ్మపండగ పెద్ద పండగ పెద్ద వేట బయలుదేరడానికి ఆదివారం ఫైనల్ ఆరోజు గుమ్మ లో పెదలబుడు పంచాయతీకి చెందిన వాళ్లు ఈ పండగ ఘనంగా నిర్వహిస్తారు నెమలిపించాలతో ఆడిపించి దింసా నృత్యాలతో సాంప్రదాయాన్ని గౌరవించుకుంటారు అలాగే గుమ్మదేవత గంగమ్మ తల్లి గుడికి వెళ్ళటకు మార్గం లేక భక్తులు అలాగే గ్రామస్తులు తమ సొంత నిధులతో మెట్లు వేసుకుంటున్నారు. తేది 21/04/2024ఆదివారము మాత్రము ప్రోగ్రాము ఘనంగా నిర్వహించుటకు సిద్ధపడుతున్నారు.

శ్రీ రామ నవమి సందర్భంగా బందరు బ్రహ్మోత్సవంలో మూడు వేలమందికి అన్న సమారాధన

మచిలీపట్నం, (ఆర్ఎన్ఓ): కృష్ణ జిల్లా కేంద్రం మచిలీపట్నం, బ్రహ్మోత్సవంలో వెంచేసియున్న శ్రీ కోండ రామస్వామి వారి ఆలయంలో శ్రీరామ నవమి నవరాత్రి మహోత్సవములు సందర్భంగా బుధవారం స్వామివారి కళ్యాణం, గురువారం నూరు సార్లు హనుమన్ చాలీసా పారాయణం, నేడు శుక్రవారం శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతాలు వైభవంగా జరిగాయి.

ఈ సందర్భంగా ఆలయం వద్ద సుమారు మూడువేల మందికి పైగా అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమాలని ఆలయ ఉత్సవ నిర్వాహక ప్రముఖులు చండిక శ్రీహరి, పెరవలి సాయి శ్రీనివాస్, చలమలశెట్టి లక్ష్మి, జవహర్ పబ్లిక్ స్కూల్ వరప్రసాద రావు, వేదాంతం హరి, రవి శ్రీనివాస రావు (డిప్యూటీ తహసీల్దార్, రి) తదితరులు పర్యవేక్షణలో మహిళలకు, పురుషులకు వేర్వేరుగా భోజన ఏర్పాట్లు చేశారు.

కాగానే నేడు తోట కోదండం (ఆర్టిస్)తో సహా పలువురులు శ్రీనివ్యనారాయణ స్వామి వారి వ్రతాన్ని ఆలయ ప్రాంగణం లో ఆచరించారు.

కొణతాలతో నామినేషన్ ర్యాలీలో పాల్గొన్న రత్నాకర్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి అనకాపల్లి అసెంబ్లీ అభ్యర్థి కొణతాల రామకృష్ణ నామినేషన్ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ రామకృష్ణ తో ర్యాలీగా బయలుదేరి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొణతాలను రత్నాకర్ ఖూపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం, దాడి అభిమానులు పాల్గొని రామకృష్ణ కి మద్దతు తెలిపారు.

సమాజ్ వాదీ పార్టీ బీ ఫారం అందజేత

- దక్షిణ నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎల్లాజీ
- 21న నామినేషన్ దాఖలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వచ్చే నెలలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు సమాజ్ వాదీ పార్టీ నాయకులు బీ ఫారాలు అంద జేశారు. ఈ మేరకు నగరంలోని సమాజ్ వాదీ పార్టీ కార్యాలయంలో శుక్ర వారం జరిగిన ఒక కార్యక్రమంలో విశాఖ దక్షిణ నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సూరాడ ఎల్లాజీ చేతుల మీదుగా పార్టీ బీ ఫారం అందజేశారు. ఈ సందర్భంగా సమాజ్ వాదీ పార్టీ విశాఖ పట్నం పార్లమెంట్ ఇంఛార్జి, ఉత్తరాంధ్ర మహిళ అధ్యక్షురాలు జాలాది విజయ మాట్లాడుతూ, ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీ ఇవ్వని విధంగా ఒక హిజ్రాకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ ఘనత తమ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ కే దక్కుతుంది అన్నారు.

ఆయుష్ ని కాపాడే ఆయుర్వేదం - నకిలీల చేతుల్లో నలుగుతున్న ప్రాచీన వైద్యం

విష్ణుమూర్తి పదకొండవ అవతారం అనిచెప్పే ధన్వంతరి ఆయుర్వేద వైద్య మూలపురుషుడు

ఆయుష్ని కాపాడి వృద్ధి చేసే వేదం ఆయుర్వేద వైద్యం. ఇది అధర్వణ వేదానికి ఉప వేదం. 'ఆయుర్వింద తేత్రివా ఆయుర్వేదः' అన్నది నానుడి. అనగా ఆయువును గూర్చిన విజ్ఞానం. ఇది భారత దేశంలో అతి పురాతనకాలం నుండి వాడుకలో ఉన్న వైద్యం. ఆధునిక వైద్యం పచ్చిన తరువాత ఇది కొంచం వెనకబడినా ప్రస్తుత కాలంలో తిరిగి ప్రాచుర్యాన్ని సంతరించుకుంది. శస్త్రచికిత్స చేసే కొన్ని వైద్యరీతుల్లో ఆయుర్వేదం ఒకటి. శాఖోపశాఖలుగా విస్తరించిన ఈ వైద్య ప్రక్రియను ఆధునిక వైద్యానికి లాగని కొన్ని రకాలైన దీర్ఘకాలిక వ్యాధుల్ని, మొండి వ్యాధుల్ని సైతం నయం చేస్తుంది విశ్వాసం . దీనిలో అనేక సంప్రదాయములు వున్నాయి.

వేదముల వలెనే ఇది మొదట బ్రహ్మ దేవుని చే స్వయంగా తెలుసుకొనబడినదని చరిత్రద్వారా తెలుస్తుంది.తర్వాత బ్రహ్మ నుండి దక్షప్రజాపతి, ఆయన నుండి అశ్వినీ దేవతలు, వారి నుండి ఇంద్రుడు ఆయుర్వేద వైద్యమును నేర్చుకున్నారని తెలుస్తుంది . ధర్మార్థ కామ మోక్షములకు అర్థంకిగా ఉన్న అనేక వ్యాధులను నయం చేయాలన్న సదుద్దేశంతో భరద్వాజ, ఆత్రేయ, కశ్యప, కాశ్యప, నిమి మొదలగు ఋషులు జనుల యందు దయ కలవారై, త్రిలోకాధిపతియైన ఇంద్రుని వేడిరి. అప్పుడు కాయ, బాల, గ్రహ, ఊర్ధ్వాంగ (శాలక్య), శల్య, దంష్ట్ర, జరా, వృష అను ఎనిమిది విభాగాలతో కూడిన ఆయుర్వేదమును ఆ ఋషులకు ఇంద్రుడు ఉపదేశించెను. ఆ ఋషులు పరమానందముతో భూలోకమునకు వచ్చి శిష్యులకు ఉపదేశించిరి. ఆ శిష్యులలో ఉత్తముడైన అగ్నివేశుడు మొదటిగా అగ్నివేశ తంత్రము అనే గ్రంథమును రచించి విశ్వవ్యాప్తి చెందింది. ఈ విధంగా ఆయుర్వేద అవతరణ జరిగి నేటికిని ఈ ఆయుర్వేదము ఒక పవిత్ర సేవాభావంతో ఋషికిలు, ఆకులు లతో వైద్య నివారణ ఔషదాలు అందిస్తూ మంచి ఆధరణలో ఈ వైద్యం సేవలందిస్తోంది.

ఆ అగ్నివేశ గ్రంథమును చరకుడు తిరగి వ్రాసి దానికి చరక సంహిత అని నామకరణం చేశారు. మరియొక పాంప్రదాయం ప్రకారం శ్రీ మహా విష్ణువు యొక్క అవతారమైన కాశి రాజైన దివోదాస ధన్వంతరి శుశ్రుతుడి శిష్యులచేత ప్రొద్గించబడినవాడై వారికి ఆయుర్వేదమును బోధించెను. ఆ శిష్యులందరు వారి వారి పేర తంత్రములను రచించారు . వాటిలో సుశ్రుత సంహిత అనునది యింతో ప్రాచుర్యమును పొందెను. ఇది పుస్తకరూపంలో తక్షశిల, నలంద విశ్వవిద్యాలయాలలో అభ్యమౌతుంది.

అంకితభావం, సేవాభావంతో చేసే ఈ పవిత్ర ఆయుర్వేద వైద్యం లో ఎనిమిది అంశాల ఆధారంతో చేస్తారు అపార ధన్యంతురులు అంటే నిస్వా గరిష్ఠులైన ఆయుర్వేద వైద్యులు.

ప్రస్తుతము ఆయుర్వేదములో పంచకర్మ బాగా ప్రసిద్ధి చెంది ఉంది. ఈ విధానముచే కండరాలు నరములకు సంబంధించిన అనేక వ్యాధులను చికిత్స చేయవచ్చు.

ఇలాంటి శాస్త్రీయ పురాతన వైద్యంలో ఔషధాకి (డ్రగ్, మెడిసిన్) పనికి వచ్చే మొక్కలు ఓషధులు (మెడిసినల్ హెర్బ్స్). ఔషధాకి పనికి వచ్చే మొక్కల వేళ్ళు మూలికలు (మెడిసినల్ రూట్స్). ఏయే మొక్కలు ఔషధాకి పనికిరావస్తాయో ఆష్టాంగ

ఆయుర్వేదంలో ప్రధాన చికిత్స పద్ధతి పంచకర్మ చికిత్స

హృదయం అన్న గ్రంధంలో లో ఇలా చెప్పబడింది.

"జగత్ ఏవమ్ అనౌషధం
న కించిత్ విద్యతే ద్రవ్యం
పసాన్నార్థయోగాయో"

అనగా ఈ జగత్తులో వైద్యానికి పనికిరానిది అంటూ ఏదీ లేదు, ఆయుర్వేదంలో,1769 ఓషధులని వాడతారు. యావద్ధారతదేశంలో నాటు వైద్యులు వాడే మొక్కలు, మూలికలు లెక్క చేస్తే దరిదాపు 5000 ఉంటాయని అంచన. భారతదేశంలో వేద కాలం నుండి మూలికలు, ఆకుల వైద్యం ఉంది.

చరక సంహితంలో పేర్కొన్న "యస్మిన్ దేషే తు జాతా తస్మిన్ తజ్జేషధం హితం" అన్న శ్లోకాన్ని బట్టి ఆసేతుహిమాచల పర్యంతం భారతదేశంలో ప్రజలు తమ తమ పరిసర ప్రాంతాల్లో పెరిగే మొక్కలని వైద్యానికి వేల సంవత్సరముల నుండే ఈ ఆయుర్వేద వైద్యం అందుబాటులో ఉండని చెప్పి తీరాలి.

ఒక పవిత్ర సేవాభావంతో ధనాపేక్ష లేకుండా చేసే ఈ పవిత్ర వైద్యం కాస్తా,ఆలోపతి వైద్య విధానం అందుబాటులోకి రావటం తో 90 వ దశకము వరకు ఆయుర్వేద వైద్యం కొంత ఒడుదుడుకులకు లోనైంది. అయితే ఆలోపతి విధానంలో వచ్చే సైడ్ ఎఫెక్ట్ వలన తిరిగి పూర్వ వైభవం పుంజుకొందని చెప్పాలి. దీనితో ఆయుర్వేద వైద్యులు కొందరు వైద్యం విశిష్టత, పవిత్రతలు గాలికొదిలేసి వైద్యం కంటే ఆర్జనే ముఖ్యం అనే సిద్ధాంతానికి వచ్చారు.ఫలితంగా ప్యాకేజీలు మొదలయ్యాయి. ఆర్థికంగా రెండుచేతులా దండుకోవాలనే దుర్బుద్ధి తొడయ్యింది ఆయుర్వేదమును అందివచ్చిన అవకాశంతో ఆర్థికంగా ఎదగాలని స్వార్థం తో వచ్చిన పేషంట్ల మానసిక బలహీనతపై దెబ్బకొట్టి చిలిపి వ్యాధులకు వైద్యంచేసే బాబుసాహెబ్ లవలే తమ దగ్గరకు వచ్చిన భార్యా భర్తలను కొన్నిలింగ్ పేరుతో బయటకు చెప్పుకోలేని సమస్యను చెప్పి భయబ్రాంతులకు గురిచేసి లక్షల్లో ఆర్జిస్తున్నారన్న ఆరోపణలున్నాయి.

ఇందుకు తోడుగా ఆయుర్వేద వైద్యులుగా అవతారం ఎత్తిన వైద్యులు కొందరు అన్ని తామై స్వలాభం కోసం స్వంత మందులు నూరి మందుల ఖిలువని ఆకుంచి ప్యాకేజులు వసూలు చేస్తున్నా కూడా 95 శాతం మంది రోగులకు వైద్యం పనిచేయడని పలువురు ఆలాంటి వైద్యులుగా చలామణీ అవుతున్న వారిని గూర్చి ఆవేదన చెందుతున్నారు. ఇంకా ఇంత డబ్బుపోసినా తగ్గలేదని రోగులు ప్రశ్నిస్తే ఆఖరి అస్త్రంగా ఆ తయారుచేసే ఆయుర్వేద మందుల్లో ఆలోపతి కి చెందిన స్టేరాయిడ్లు, పెయిన్ కిల్లర్లు కలిపి నూరి ఆయుర్వేద మందులుగా ఇస్తారట. పూర్తిగా స్వంత మందులు నూరి ఇస్తూ భారీ లాభాలకు అలవాటు పడి ఆలోపతి లో ఎం ఎస్, ఎం డి ల స్థాయిలో తీయించాల్సిన ఎం ఆర్ ఐ, సిటీ స్కాన్ లు కూడా తీయించి కమిషన్లు గుంజటం పేషంట్లపై అదనపు భారమే.అసలు ఆయుర్వేదం వైద్యం వలన అర్జన ఎంత, కోనే ఆస్తిపాస్తులు, నె లానాలా చెల్లించే ఈ ఎం ఐ లు ఎంత? అని ఏచారణ చేస్తే వాస్తవాలు, జరిగే అక్రమాలు బయటకు వస్తాయని సాటి వైద్యులే చెబుతున్నారు.ఇక ఆయుర్వేద స్థాందర్డ్ కంపెనీ ల ఔషద రిప్రజెంటివ్ లు వస్తే మందు మీద రేటులో 50శాతం కమిషన్ ఇస్తేనే అక్రమార్జనకు అలవాటైన ఒక సంచికట్టు వైద్యుడు తనవద్దకు రావాలంటాడని అందువలన ఇంచుమించు ఏ ప్రముఖ ఆయుర్వేద ఔషద కంపెనీ రిప్రజెంటేటివ్ కూడా కృష్ణా జిల్లా కేంద్రంలో ని ఆ వైద్యుడి వైపు గాని , వైద్యశాల వైపు తొంగి చూడరట.అసలు ఇంతెందుకు జిల్లా కేంద్రంలో 1952 లో ఆయుర్వేద ఔషద విక్రయ వ్యాపారం ప్రారంభించి నేటికిని ఆనుపంశీయంగా, అంకితభావంతో అదే వ్యాపారం కొనసాగిస్తున్న ఒక వ్యాపారితో, అడ్డగోలు గా స్వంతంగా నకిలి మందులు తయారు చేస్తూ చేతికి ఎముక లేకుండా పేషంటలను దోచుకుంటున్న అహం నిండిన ఒక ఆయుర్వేద వైద్యుడు నువ్వు 70ఏళ్ళ పైగా ఈ వ్యాపారం చేస్తున్నావు ఎంత సంపాదించావు? నేను చూడు అన్నట్లు గర్వంగా మాట్లాడటం జరిగిందట. ఈ అహంకారపు మాటలకు ఆ వ్యాపారి తెల్లబోయినట్లు తెలిపాడు.అంటే పిల్ల పచ్చి గుడ్డను వెక్కిరించినట్లు.

గతంలో ఇదే కేంద్ర పట్టణంలో ఒక ఆయుర్వేద వైద్యశాలకు అనుబంధంగా వున్న బ్లడ్ బ్యాంక్ లాబ్ లో ఎయిడ్స్ లేకుండానే ఎయిడ్స్ ఉందని తప్పుడు రిపోర్ట్ ఇచ్చి భయభ్రాంతులకు గురిచేసి లక్షల్లో గుంజుదామనుకున్న విషయం కృష్ణా జిల్లా కేంద్రం లో బయటపడింది. వైద్య శాఖాధికారి విచారణ జరిపి సీజ్ చేసి మూసివేసినా పుట్టు కతో వచ్చిన బుద్ధి పుడకలతో పొదగ్గుట్లు ఇంక చేతిమాటం పోలేదని, వచ్చిన రోగిని పడాల్సిన చేతో పడ్డావు రా అనుకుంటూ ఆయుర్వేదాన్ని అడ్డపెట్టుకుని పరిభ్రమదలేని స్వంత తయారీ మందులతో మరింత రోగాన్ని ముదరబెడుతూ, అలవిగాని ప్యాకేజలతో రోగులను అదరగొడుతు అడ్డ అదుపు లేకుండా ప్రభలా వెలిగి పోతున్న ఆ వైద్యశాల విషయం తెలియక వెళ్లి, సాలె గూటిలో చిక్కున్నట్లు రోగులు, వారి సంరక్షకులు వాపోతున్నారు.

ఆయుష్ము కాపాడి వృద్ధి చేసే వేదం ఆయుర్వేద వైద్యం అనే మాట దేముడెరుగు, ఇలాంటి స్వార్థపరుల కోర్లలో ఆయుర్వేద శాస్త్రం, పేషంట్లు కూడా చిక్కుకుని ఆయుమని అర్థఆయుష్షు తో ముగిస్తున్నారు. ఇది అత్యంత బాధాకరం అంటున్నారు ఆయుర్వేద నిపుణులు.

చలాపి పూర్ణచంద్ర రావు
సీనియర్ జర్నలిస్ట్
9491545699

విశాఖ పార్లమెంటు స్థానానికి రెండో రోజు ఆరు నామినేషన్లు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్టణం పార్లమెంటు స్థానానికి రెండో రోజు శుక్రవారం ఆరు నామినేషన్లు దాఖలు అయ్యాయి. బహుజన సమాజ్ వాదీ పార్టీ నుంచి పెదపెంకి శివప్రసాద్, దళిత బహుజన పార్టీ నుంచి బన్న రమేష్, స్వతంత్ర అభ్యర్థులుగా సొండి కృష్ణ, మొహమ్మద్ గౌస్ ముద్దీన్ ఖాన్, చప్పిడి రాము జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జునను తన ఛాంబర్లో కలిసి ఒక్కో సెట్ నామినేషన్ పత్రాలు అందజేయగా నవ భారత నిర్మాణ సేవా పార్టీ నుంచి చింతాడ సూర్యం రెండు సెట్లు సమర్పించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు జిల్లా ఎన్నికల అధికారి సమక్షంలో ప్రతిజ్ఞ చేశారు. రెండో రోజు ఉదయం 11.00 నుంచి సాయంత్రం 3.00 గంటల వరకు సాగిన ప్రక్రియలో అభ్యర్థుల నామినేషన్ పత్రాలను జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్ పరిశీలించి సహకరించారు.

కదం తొక్కిన కార్యకర్త

పశ్చిమలో ఆడారి ఆనంద్ కుమార్ కి పోటెత్తిన అభిమానం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పశ్చిమ నియోజకవర్గంలో వైసీపీ కార్యకర్తలు కదం తొక్కారు. నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ కి అభిమానం పోటెత్తింది. 14 వార్డులకు చెందిన కార్యకర్తలు, జన సందోహంతో నియోజకవర్గంలోని రహదారులు నిండిపోయాయి. శుక్రవారం ఉదయం పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గా నామినేషన్ పత్రాలు దాఖలు చేయడానికి రాజ్యసభ సభ్యులు వై వీ సుబ్బారెడ్డి తో కలిసి ఆడారి ఆనంద్ కుమార్ గోపాలపట్నం నూకాంబికా ఆలయంలో అమ్మవారి ఆశీస్సులు తీసుకుని జ్ఞానాపురం జీవీఎంసీ జోనల్ కార్యాలయానికి బయలు దేరారు. గోపాలపట్నం నుంచి ఎన్ ఏ డి, కరాస, మర్రిపాలెం, కంచరపాలెం మీదుగా, ముఖ్య నాయకులు, ఆయా వార్డుల కార్పొరేటర్లు, కార్యకర్తలు, అభిమానుల తో కలిసి జ్ఞానాపురం జోనల్ కార్యాలయానికి చేరుకొని, ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఈ సందర్భంగా వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ విశాఖపట్నం లో అన్ని స్థానాల్లో వైసీపీ విజయం సాధిస్తుందని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో పశ్చిమ నియోజక వర్గం అభ్యర్థిగా ఆడారి ఆనంద్ కుమార్ నామినేషన్ వేసినట్టు తెలిపారు. నియోజకవర్గంలో అత్యంత ప్రసిద్ధి చెందిన నూకాలమ్మ వారి ఆశీస్సులు తీసుకోవడం ఎంతో శుభకరమని అన్నారు. ఆడారి ఆనంద్ కుమార్ మంచి మెజార్టీతో గెలవాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసామన్నారు. విశాఖ పార్లమెంట్ అభ్యర్థిగా బొత్స ఝాన్సీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ ఓటమి భయంతోనే గుడికి తాళాలేశారని సుబ్బారెడ్డి మండిపడ్డారు. పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో వైసీపీ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో వైసీపీ కి సానుకూల పవనాలు ఉన్నాయని అన్నారు. ఆయా వార్డుల్లో ప్రచారానికి వెళ్ళినపుడు, వారి నుంచి అనూహ్య స్పందన లభిస్తోందన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో సమన్వయ కర్తగా బాధ్యతలు తీసుకున్న తరువాత ఆయా ప్రాంతాల్లో 265 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. అలాగే సొంత నిధులతో అవసరమైన వారికి పెన్షన్ లు, విద్య, వైద్యానికి సంబంధించిన ఆర్థిక సహాయాలు అందినట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలే తనను గెలిపించనున్నాయని తెలిపారు.

జిల్లాకు మూడు కేంద్రీయ విద్యాలయాలు తీసుకొస్తా

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): గెలిచిన అతి కొద్ది రోజుల్లోనే అనకాపల్లి జిల్లాలో మూడు కేంద్రియ విద్యాలయాలు తీసుకువచ్చే బాధ్యత నాది అంటూ వాకర్స్ అసోసియేషన్ సభ్యులుకు కూటమి అనకాపల్లి పార్లమెంట్ ఉమ్మడి భాజపా అభ్యర్థి సీ.ఎం రమేష్ హామీ ఇచ్చారు.

పట్టణంలో శుక్రవారం ఉదయం ఎన్టీఆర్ బెల్లం మార్కెట్ యార్డ్ లో అనకాపల్లి వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఆహ్వానంమేరకు సీ.ఎం రమేష్ ముందుగా వాకర్ల తో కలసి మార్కెట్ యార్డులో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాల వేసి మార్కెట్ అంత నడుస్తూ స్థానిక వాకర్లతో మమేకమయ్యారు.ఆయన్ని చూసిన వాకర్లు అత్మీయంగా పలకరిస్తూ అలింగనం చేసుకున్నారు. అడుగడుగునా వాకర్స్ గెలుపు మీదే అంటూ విజయసూచిక చూపించారు.

అనంతరం వాకర్స్ సభ్యులు కోరిక మేరకు కాసేపు సైకిల్ తొక్కారు.ఈ సందర్భంగా పలువురు వాకర్ల తో మాట్లాడుతూ అనకాపల్లి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేద్దామన్నారు. ఇక్కడ ఉన్న పాలకులు దోచుకోవడం తప్ప అభివృద్ధి చేయలేదన్నారు.ఆరోగ్యమే మహాభాగ్యం అంటూ ఇంత పెద్ద పట్టణంలో వాకర్స్ కొరకు కనీసం ట్రాక్ లేకపోవడం ఏంటి అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. పట్టణ వాసుల వారి సౌకర్యర్థం కొరకు అభివృద్ధి దిశగా అనేక ఆలోచనలు తో పక్క ప్రణాళికలతో ఉన్నాను అని పీజీ చదివిన పిల్లలు ఉపాధి హామీ కూలిపనికి పోతుంటే బాధగా గా ఉంది అని ఇలాంటి రోజులు భవిష్యత్తులో రాకుండా విద్య, అభివృద్ధి, ఉపాధి ద్యేయం గా పనిచేస్తాను అని తెలిపారు.వాకార్ల అసోసియేషన్ సభ్యులు డి.డి నాయుడు గారు మన అనకాపల్లి పట్టణానికి కేంద్రియ విద్యాలయంను తీసుకురండి అని అడగగా కేంద్రం మంజూరు చేసినదానిని ఈ రాష్ట్ర ప్రభుత్వం మన అనకాపల్లి నాయకులు పూర్తిగా అటక ఎక్కించేసారు, కస్టపడి దావోస్ లో లులు వాళ్ళతో మాట్లాడి వైజాగ్ కు తీసుకువస్తే జె టాక్స్ అందలేదు అని ఈ ప్రభుత్వం పాలకులు వారిని పంపించేశారు అంటూ వ్యంగ్య అస్త్రాలు కురిపించారు.చివరిగా అసోసియేషన్ సభ్యులు అందరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు .అనకాపల్లి జిల్లా పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే భాద్యతను తీసుకుంటానని భాజపా, తెలుగుదేశం, జనసేన పార్టీల మహా కూటమి కి అవకాశం ఇవ్వాలని ఓటు వేసి ఆశీర్వదించాలి అని కోరారు. డాక్టర్ డిడి నాయుడు సీఎం రమేష్ ను శాలువాతో సత్కరించారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, కొణతాల అప్పలరాజు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు భాజపా ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

షాడో వ్యయ రిజిస్టరు పక్కాగా నిర్వహించాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): షాడో వ్యయ రిజిస్టరు పక్కాగా నిర్వహించాలని అరకు పార్లమెంటరీ నియోజకవర్గ వ్యయ పరిశీలకులుగా గుర్ కరణ్ సింగ్ అన్నారు. సహాయ వ్యయ పరిశీలకులతో జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో శుక్రవారం వ్యయ నమోదుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీలో ఉన్న అభ్యర్థులు ప్రచారంలో భాగంగా నిర్వహించే ర్యాలీలు, సమావేశాలు, ఇతర కార్యక్రమాలపై దృష్టి సారించాలని అందులో జరిగే కాఫీ, టీ, తాగు నీరు వంటి అంశాలతో సహా వాహనాల వినియోగం తదితర ప్రతి వ్యయాన్ని పరిశీలించాలని ఆయన స్పష్టం చేశారు. ఎక్కడా ఎటువంటి అశ్రద్ధ చేయరాదని ఆయన ఆదేశించారు. సహాయ వ్యయ పరిశీలకులు చక్కగా పని చేసి ఎన్నికలు అనే గొప్ప పనికి గౌరవం తీసుకురావాలని కోరారు. అనుమతులు పొందిన వాహనాల వివరాలు నోడల్ అధికారి వద్ద ఉండాలని ఆయన స్పష్టం చేశారు. వ్యయ నమోదులో పాటిస్తున్న విధానాలను సహాయ వ్యయ పరిశీలకులను అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మరియు అరకు పార్లమెంటరీ నియోజకవర్గ సహాయ రిటర్నింగ్ అధికారి ఎస్ ఎస్ శోబిక, వ్యయ విభాగం నోడల్ అధికారి మరియు జిల్లా సహకార అధికారి పి శ్రీరామ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కన్నబాబు రాజు నామినేషన్

జన సముద్రంగా మారిన యలమంచిలి మెయిన్ రోడ్
నియోజకవర్గములో పలు అభివృద్ధి పనులు చేసా
యలమంచిలి ప్రజల రైల్వే పై ఓవర్ సమస్య తీర్చా

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): యలమంచిలిలో శుక్రవారం ఉదయం నుండీ పాత జాతీయ రహదారితో పాటుగా ప్రతీ వీధి, నియోజకవర్గములో గల నాలుగు మండలాల నుంచి అశేషంగా తరలివచ్చిన వైఎస్సార్సీపీ అభిమానులతో జై జై జగన్ జై కన్నబాబు రాజు అనే నినాదాలుతో మారు మ్రోగింది.యలమంచిలి నియోజకవర్గ శాసనసభా స్థానానికి వై.యెస్.ఆర్.సీ.పీ. ఎమ్మెల్యే అభ్యర్థిగా యూ.వి.రమణమూర్తి రాజు (కన్నబాబు) శుక్రవారం మధ్యాహ్నం 11 గం.లకి నామినేషన్ వేశారు.ముందుగా మండలంలో మేజర్ పంచాయతీ ఏటికొప్పాకలో గల బండిమాంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి అక్కడ నుంచి యలమంచిలి పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం పార్టీ కార్యాలయం నుండి 10:30గం. ల ప్రాంతంలో సుమారు పదిహేను వేల మంది కార్యకర్తలతో బయల్దేరి ఊరేగింపుగా వచ్చారు.ఎన్నికల కమిషన్ నిబంధనలను అనుసరిస్తూ ప్రభుత్వ ఆసుపత్రి ముంద పాత జాతీయ రహదారిపై అనకాపల్లి ఎంపీ భీశెట్టి సత్యవతమ్మ ప్రస్తుత ఎంపి అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, నియోజకవర్గ పరిశీలకులు రొంగలి జగన్నాథం,మాజీ డిసిసిబి చైర్మన్ యు. సుకుమార్ వర్మలతో కలిసి కాలినడకన వచ్చి ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె.మనోరమకి నామినేషన్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.నామినేషన్ అనంతరం కన్నబాబు రాజు మాట్లాడుతూ యలమంచిలి నియోజకవర్గములో గతంలో మాదిరిగానే సువర్ణ పరిపాలన అందిస్తానని ప్రతీ ఒక్కరూ విజ్ఞతతో ఆలోచించి తనని అసెంబ్లీ అభ్యర్థి గా గెలిపించాలని ప్రార్థించారు.అలాగే రాష్ట్రంలో సువర్ణ పాలన కోసం జగన్మోహన్ రెడ్డిని మరలా ముఖ్యమంత్రి ని చేయడమే లక్ష్యంగా పెట్టుకుని ఏ పార్టీ ప్రలోభాలకు గురికావద్దని కోరారు.ఈ కార్యక్రమంలో రమణమూర్తి రాజు (కన్నబాబు) వెంట రంగా సాయి, బొద్దపు యర్రయ్యదొర, బోదెపు గోవింద్ లతో పాటు నియోజకవర్గములో గల నాలుగు మండలాల నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు.

35 వ వార్డులో శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి నిత్య శుక్రవార మహా అన్న దానం

ఓం శ్రీమాతా జై భవాని ఈరోజు విశాఖ దక్షిణ నియోజకవర్గం 35వ వార్డులో స్వయంభుగా వెలసిన శ్రీ శ్రీ శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి నిత్య శుక్రవార మహా అన్న దానం సందర్భంగా అమ్మవారి కి మన విశాఖ దక్షిణ నియోజకవర్గం సీనియర్ నాయకులు సీతంరాజు సుధాకర్ గారు 35వ వార్డు కార్పొరేటర్ విల్లూరు భాస్కరరావు గారు 29 వ వార్డ్ కార్పొరేటర్ వూరుకుటి నారాయణ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర లో శ్రీ నారా చంద్ర బాబు నాయుడు గారి నామినేసన్ విజయవంతం కావాలని రాష్ట్రం లో ఉమ్మడి ప్రభత్వం ఏర్పాటు కావాలి అని రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు పెట్టాలని పార్లమెంట్. అభ్యర్థి శ్రీ భరత్ ఉమ్మడి సౌత్ ఆసంబ్లీ అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ గారి ని

గెలిచేలా అమ్మవారి ఆశీర్వాదం ఉండాలని ఎప్పటిలాగే ప్రతి శుక్రవారం జరిగే అన్నదాన కార్యక్రమానికి అన్నదాత సౌత్ టీడీపీ నాయకులు సుధాకర్ ఆర్థిక సహాయంతో భక్తులకు శ్రీ సీతం రాజు సుధాకర్ 35 వ వార్డ్ కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు వారి చేతుల మీదగా స్వయంగా వారే భక్తులకు వడ్డించడం జరిగినది వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో విశాఖ దక్షిణ నియోజకవర్గం అభివృద్ధి చెందేలాగా అమ్మవారి చల్లని చూపు కరుణ కటాక్షం ఉండాలని చిత్తశుద్ధి తో పరిపాలన చేసే నాయకుడు విశాఖ దక్షిణ నియోజకవర్గం కి రావాలని 10 సం దరిద్రం పోయేలా అమ్మవారు కరుణ చూపాలని కోరుకున్నారు కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు భక్తి మంగరాజు మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

Sugar Free Fitearly
సడివయస్కులకు దివ్య శక్తి ఫిట్ ఎర్లీ
थकावट से सत्वर उपसमन फिट एर्ली

వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?

మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?

దిగులు చెందకండి.

"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.

సోయప్రోటీన్, వే ప్రోటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తారన్, శొంఠి, తులసి, అశ్వగంధ

తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ట వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కం మైన ఫలితాలను ప్రకటించు కోబడిన ఉపాహారం

ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి
ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179
ఈ-మెయిల్: surampudi43@gmail.com

HERBINDO LABS PRIVATE LIMITED ® HEALTH AND HAPPINESS
Compli

HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa,
Street No 16,
Amberpet, Hyderabad - 500013,
Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

డ్రై డే పాటించేలా ప్రజల్లో చైతన్యం కలిగించాలి

పార్వతీపురం రూరల్, (విశాఖ సమాచారమ్): డ్రైడే పాటించేలా ప్రజల్లో చైతన్యం కలిగించాలని జిల్లా మలేరియా అధికారి(డిఎంఓ) డాక్టర్ టి. జగన్ మోహనరావు అన్నారు. నర్సిపురం లో వైద్య సిబ్బంది చేపట్టిన డ్రైడే-డ్రైడే కార్యక్రమాన్ని ఆయన శుక్రవారం పరిశీలించారు.ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలను పరిశీలించారు. కుండీలు, నిరుపయోగంగా ఉన్న నీరు,పాడైన వస్తువులు, రబ్బర్లోల్లు, ప్లాస్టిక్ వస్తువులు తదితర వాటిలో నీటిని పరిశీలించి దోమల లార్వా గుర్తించిన వాటిని స్థానికులకు చూపించి,వాటి వల్ల వచ్చే అనారోగ్య సమస్యలపై అవగాహన కల్పించి అనంతరం వాటిని పారబోయించారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కాల్వల్లో చెత్త,చెదారం వేయరాదని అందువల్ల నీరు ఆక్కడ నిల్వ ఉండి, దోమలు వృద్ధి చెంది మలేరియా,డెంగ్యూ తదితర వ్యాధులకు కారణమవుతాయి అని అన్నారు.ఇళ్ళల్లో వాడుక కోసం ఉంచిన నీరు ఎక్కువ రోజులు ఉంచరాదని తెలియజేసారు. అనంతరం స్థానిక సచివాలయంలో సిబ్బందితో సమీక్ష జరిపారు. గ్రామంలో నిర్వహించిన డ్రైడే వివరాలు సంబంధిత యాప్,వెక్టర్ కంట్రోల్ హైజీన్ యాప్ లో ఆన్లైన్ నమోదును పరిశీలించారు.వీటిపై కార్యచరణ చేయాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు.అనంతరం ప్రిజం10 అములు తీరుపై ఆరా తీశారు.అదాప్షన్ అధికారులు పర్యవేక్షణ చేస్తున్న గర్భిణీ, బాలింతల వివరాలు తెలుసుకుని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ సూర్యనారాయణ,పంచాయతీ కార్యదర్శి ఎం.జగన్మోహనరావు,వైద్య సిబ్బంది ఆదిలక్ష్మి,రాజేశ్వరి, వెంకటరమణ, కృష్ణవేణి,అంగన్వాడీ టీచర్ సుందరమ్మ ,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కమాండ్ కంట్రోల్ రూమ్లను పరిశీలించిన వ్యయ పరిశీలకుల బృందం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పర్యటనలో భాగంగా జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర వ్యయ పరిశీలకులు నీనా నిగం, విశాఖపట్టణం పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు రంగరాజన్, భీమిలి, తూర్పు, దక్షిణ అసెంబ్లీ నియోజకవర్గాల వ్యయ పరిశీలకులు సౌమ్య పాండే జైన్, ఉత్తర, పశ్చిమ, గాజువాక, పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గాల వ్యయ పరిశీలకులు అక్తా జైన్ లు జిల్లా కలెక్టరేట్ సముదాయంలో ఏర్పాటు చేసిన వివిధ మానటరింగ్ కమిటీ కేంద్రాలను సందర్శించారు. ఆయా కేంద్రాల ద్వారా అందుతున్న సేవలపై అక్కడున్న అధికారులను ఆరా తీశారు. అక్కడ పరిస్థితిని గమనించిన వారంతా స్థానిక అధికారులకు పలు సూచనలు చేశారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ మీటింగ్ హాలులో వివిధ అంశాలపై సమీక్షించిన వారు కంట్రోల్ రూమ్ లను సందర్శించారు. ఈ క్రమంలో జిల్లా ఎన్నికల అధికారి & కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున, ఎంసీసీ నోడల్ అధికారి సీఏం సాయికాంత్ వర్మ ఆయా కేంద్రాల ద్వారా అందుతున్న సేవలపై వ్యయ పరిశీలకుల బృందానికి వివరించారు. 24×7 వెబ్ కాస్టింగ్, ఎంసీఎంసీ, కంప్లైంట్ మానటరింగ్ కేంద్రాలను సందర్శించిన బృంద అధికారులు అక్కడ అందుతున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. డాష్ బోర్డ్, జియో ట్యాగింగ్ ద్వారా వాహనాల రాకపోకలు, ఇతర ప్రక్రియలను ఆన్లైన్ ద్వారా పరిశీలించారు.

మీడియాపై మితమీరిన ఆంక్షలు...!

పార్వతీపురం స్టాఫ్ రిపోర్టర్

పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద గత రెండు రోజులుగా మీడియాపై అధికారులు మితిమీరిన ఆంక్షలు విధించారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చిందంటూ, నామినేషన్ల పర్వం జరుగుతుందంటూ... మీడియా ప్రతినిధులను కనీసం గేటు దాటి లోపలకు అనుమతించడం లేదు. మెయిన్ రోడ్డు నుండి కార్యాలయానికి వెళ్లే ప్రధాన గేటును మూసివేసి అక్కడ పోలీసు పహారా ఏర్పాటు చేశారు. ద్విచక్ర వాహనాలతో కాదు కదా కనీసం నడవైనా లోపలికి వెళ్లే పరిస్థితి లేకుండా చేశారు. మీడియా ప్రతినిధులమంటూ చెప్పినా... మీడియా కూడా లోపలికి అనుమతి లేదంటూ కొంతమంది పోలీస్ అధికారులు, సిబ్బంది మీడియా ప్రతినిధులపై శుక్రవారం ఓవర్ యాక్షన్ చేశారు. 43 డిగ్రీల ఉష్ణోగ్రత ఎండలో గేటు బయట మీడియా ప్రతినిధులు నామినేషన్ల వార్తల కోసం పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొంది. కనీసం కార్యాలయం వద్ద ఉన్న చెట్టునీడకు కూడా అనుమతించకపోవటంతో మీడియా ప్రతినిధులు ఇబ్బంది పడ్డారు. కనీసం ఆరుబయట నీడ కోసం టెంట్ కూడా వేసే పరిస్థితి లేదు. ఇక తాగునీటి సంగతి చెప్పక్కర్లేదు. ఆది నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం అధికారులు తీరు మీడియాపై మింగుడు పడటం లేదు. జిల్లా ఏర్పడినప్పటి నుండి కార్యాలయ పరిపాలనకు సంబంధించిన విషయాలు డి ఐ పి ఆర్ ఓ కార్యాలయం ఇచ్చిందే రానుకోవడమే తప్ప, అంతర్గతంగా జరుగుతున్న పరిపాలన వైఫల్యాలు కానీ మీడియా వెలికి తీసే పరిస్థితులు కానరావడం లేదు. అప్పుడప్పుడు ప్రెస్ మీట్లకోసం పిలిచి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తాను చదవాల్సిన రెండు మూడు పేజీలు చదివేసి వెళ్లిపోతుంటారు. మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు ఏమాత్రం సమాధానం చెప్పే పరిస్థితి ఇక్కడ ఉండదు. ఇది ఇలా ఉండగా పార్వతీపురం డి ఐ పి ఆర్ ఓ కార్యాలయం నియంతృత్వ ధోరణి కనపరుస్తోంది. అక్రిడేషన్లు ఉన్నవారు మాత్రమే వెలికరులంటూ కొత్త భాష్యం చెబుతోంది. అక్రిడేషన్లు జారీలో పలు అక్రమాలు జరిగినట్లు ఆరోపణలున్నాయి. ఈ విషయమై పలువురు వెలికరులు, వెలికరుల సంఘాలు అక్రిడేషన్ల జాబితా అడిగినా... ఇంతవరకు బయటపెట్టే పరిస్థితి లేదు. చివరకు ఆర్టిఐ లో అడిగినా ఇచ్చే పరిస్థితి లేదు. ఇదిలా ఉండగా ప్రస్తుత పోటీ రోజుల్లో నామినేషన్ల న్యూస్ ను త్వరితగతిన ప్రజలకు చేరవేసేందుకు వెలికరులు, మీడియా ప్రతినిధులు తహతహలాడారు. మధ్యాహ్నం మూడు గంటల తర్వాత డిపిఆర్ఓ కార్యాలయము ఇచ్చే ఫోటోలు, వీడియోలు, సమాచారాన్ని తీసుకోవడమే తప్ప ఈ లోపు కార్యాలయంలో ఏం జరిగిన విషయాన్ని బయట చెప్పే అవకాశం లేకుండా మీడియాను కట్టుదిట్టం చేశారు. ఇదిలా ఉండగా జిల్లాలోని కురుపాం, సాలూరు, నియోజకవర్గంలో జరిగిన నామినేషన్ల వివరాలు ఫోటోలు వెంటనే సోషల్ మీడియాలో హల్చల్ చేయాయి. కానీ పార్వతీపురం జిల్లా కేంద్రంలో జరిగిన నామినేషన్ల వివరాలను మాత్రం వెంటనే బయటికి చెప్పే పరిస్థితి లేకుండా జిల్లా కలెక్టర్ కార్యాలయం అధికారులు నొక్కిపట్టారు. ఆది నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం తో పాటు ఇతర కార్యాలయాల్లో జరుగుతున్న పరిపాలన వైఫల్యాలను మీడియా వెలికి తీసే పరిస్థితి లేకుండా అధికారులు ప్రయత్నిస్తున్నారు. జిల్లాలో దాదాపు పరిపాలన లో అధికారులు విఫలమయ్యారు. కనీస అవసరాలు తాగునీరు, పారిశుద్ధ్యం తదితరవి ప్రజలకు ఇచ్చే పరిస్థితి లేదు. ఇదిలా ఉండగా శుక్రవారం పలువురు సాధారణ వ్యక్తులు వ్యక్తిగత పనుల మీద జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వస్తే వారిని సైతం సంబంధిత పోలీసులు లోపలికి అనుమతించలేదు. దీంతో సామాన్యులతో పాటు మీడియా ప్రతినిధులు ఇబ్బందులు పడ్డారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి మీడియాపై నియంతృత్వ ధోరణి విడనాడాలని పలువురు మీడియా ప్రతినిధులు డిపిఆర్ఓ రమేష్ వద్ద మొరపెట్టుకున్నారు.

యలమంచిలి జన సేన రెబెల్ గా పోటీ చేస్తా

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జన సేన యలమంచిలి ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయకుమార్ చేసిన అవినీతి అక్రమాలపై పార్టీ అధిష్టానం స్పందించకుండా టికెట్ ఇవ్వడం అన్యాయమన్నారు. తన మీద హత్యా ప్రయత్నం చేశారని, కోర్టులో ఇంకా కేసు నడుస్తుండని గుర్తు చేశారు. తన వద్ద అన్ని ఆధారాలు వున్నాయన్నారు. ఒక మహిళ వద్ద వ్యాపారం నిమిత్తం రూ.50 లక్షలు వసూలు చేసి మోసం చేశారని ఆరోపించారు. ఆమె పోలీస్ కమిషనర్ కు, జన సేన అధినేత పవన్ కల్యాణ్ కు ఫిర్యాదులు చేశారని గుర్తు చేశారు.

పూడిమడక గ్రామంలో ఒక వ్యక్తి వద్ద డబ్బులు వసూలు చేశారని, ఒక దొంగ నోట్ల వ్యవహారంలో విజయకుమార్ పాత్ర వుందన్నారు. సర్వే లో విజయకుమార్ కన్నా నోటాకే ఎక్కువ ఓట్లు పడ్డాయన్నారు. విజయ్ కుమార్ అన్యాయాలను ప్రశ్నించిన మత్స్య కారుల మీద గతంలో దాడులు చేసారని,తాను జన సేన రెబెల్ అభ్యర్థిగా స్వతంత్ర అభ్యర్థి గా పోటీ చేస్తానని ప్రకటించారు.పలు అవినీతి అక్రమాలపై పార్టీ అధిష్టానం స్పందించకుండా టికెట్ ఇవ్వడం అన్యాయమన్నారు. తన మీద హత్యా ప్రయత్నం చేశారని, కోర్టులో ఇంకా కేసు నడుస్తుందని గుర్తు చేశారు. తన వద్ద అన్ని ఆధారాలు వున్నాయన్నారు. ఒక మహిళ వద్ద వ్యాపారం నిమిత్తం రూ.50 లక్షలు వసూలు చేసి మోసం చేశారని ఆరోపించారు. ఆమె పోలీస్ కమిషనర్ కు, జన సేన అధినేత పవన్ కల్యాణ్ కు ఫిర్యాదులు చేశారని గుర్తు చేశారు.

పూడిమడక గ్రామంలో ఒక వ్యక్తి వద్ద డబ్బులు వసూలు చేశారని, ఒక దొంగ నోట్ల వ్యవహారంలో విజయకుమార్ పాత్ర వుందన్నారు. సర్వే లో విజయకుమార్ కన్నా నోటాకే ఎక్కువ ఓట్లు పడ్డాయన్నారు. విజయ్ కుమార్ అన్యాయాలను ప్రశ్నించిన మత్స్య కారుల మీద గతంలో దాడులు చేసారని,తాను జన సేన రెబెల్ అభ్యర్థిగా స్వతంత్ర అభ్యర్థి గా పోటీ చేస్తానని ప్రకటించారు.పలు అక్రమాలు చేశారని విచారం వ్యక్తం చేశారు. యలమంచిలి నియోజకవర్గంలో విజయ కుమార్ ఓడిపోవడం ఖాయమన్నారు.

పలు కంపనీలను బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు వసూలు చేశారని, ఆయన 2002 లో తన మీద దాడి చేశారని గుర్తు చేశారు. ఉత్తరాంధ్ర నేతలు కూడా ఆయన్ను మందలించారు. 2014లో టీడీపీ లో ఇన్చార్జి గా వున్నపుడు పార్టీ లో బ్లాక్ మెయిల్ చేసి నాలుగు కోట్ల మేరకు వసూలు చేసి జన సేన లో చేరారని ఆరోపించారు. 2019 ఎన్నికలలో కన్నబాబు వద్ద ఒప్పందంతో క్రాస్ ఓటింగ్ ప్రోత్సహించారని విమర్శించారు. ఆయన పార్టీకి ఏనాడు ఉపయోగ పడలేదన్నారు. కిరణ్ భార్య ఎంపిల్లి నూక రత్నం మాట్లాడుతూ తన భర్త మీద తరచూ దాడులు జరుగుతున్నాయన్నారు. విజయ కుమార్, ఆతని అనుచరులు నిత్యం వేధిస్తున్నారని బాధను వ్యక్తం చేశారు.

మీడియా సమావేశంలో జనసైనికులు, వాసు పల్లి నాగేష్, శివాజీ, తాతాజీ, వీర మహిళలు సూకాలమ్మ, గరికిన మహి, ధన లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

45వేల ఓట్ల మెజార్టీతో గెలిచి తీరుతాం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యేగా పోటీ చేయుచున్న కె.కె రాజు శుక్రవారం జన ప్రభంజనం మధ్య భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర రీజనల్ కో-ఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు వై.వి.సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా 49 వార్డు ఎన్ జి జి ఓ ఎన్ కాలనీలో గల శ్రీశ్రీశ్రీ వైభవ వెంకటేశ్వర స్వామి వారి దర్శనం చేసుకుని అక్కడ నుండి భారీ బైక్ ర్యాలీగా విశాఖ ఉత్తర నియోజకవర్గం వైసీపీ కార్యాలయం వరకు చేరుకొని అక్కడ నుండి సీతమ్మధార ఎమ్మార్వో ఆఫీస్ వరకు భారీ ర్యాలీగా వెళ్లి ఎంఆర్ఓ ఆఫీస్ లో గల విశాఖ ఉత్తర నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్ కు తన నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాలలో వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో ఎన్నడూ లేనంత అనేక అభివృద్ధి కార్యక్రమాలు మరియు సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడం జరిగిందని ప్రజలు వైసీపి మళ్లీ గెలిపించాలని ఎంతో ఆశగా ఉన్నారని ఈ ఎన్నికల్లో ఎన్ని కుట్రములు వచ్చినా నేను 45000 ఓట్ల మెజారిటీతో గెలవడం తథ్యమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ హరివెంకట కుమారి, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, విశాఖ నగర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురు కోలా గురువులు, మాజీ ఎమ్మెల్యే వైనాల విజయకుమార్, విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ పరిశీలకులు బొక్కుల వెంకటరావు, బాబాల క్రిసివానరావు, జివిఎంసి డివ్యూటీ మేయర్ కటుమూరి సతీష్, VMRDA వైర్మన్ నవనల చంద్ర మౌళి, ఎన్నికల పరిశీలకులు బాల రాజు,బొడ్డేటి కాశి విశ్వనాథ్, సీతాడ రమణి కుమారి, పీలా ఉమా రాణి, కార్పొరేటర్లు డివ్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హనుక్,డివ్యూటీ ఫ్లోర్ లీడర్,మండల పార్టీ అధ్యక్షులు అల్లు శంకరరావు, స్టాండింగ్ కమిటీ సభ్యులు చల్లా రజని & ఈశ్వరావు,కంటిపాము కామేశ్వరి, కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు,సాడి పద్మావెద్ధి,సారిపల్లి గోవింద్, ఆళ్ల లీలావతి & శ్రీనివాసరావు, పి. ఉషశ్రీ, వావిలపల్లి ప్రసాద్, రెయ్యి వెంకటరమణ,బర్మత్ అలి,కె.వి.యస్ శశాక, కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు,జ. వి. రవిరాజు,మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, డైరెక్టర్లు, మండల ఇంచార్జ్ లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు & సభ్యులు, సచివాలయం కన్వీనర్లు, బూత్ కన్వీనర్ & సభ్యులు,గృహ సారథులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676